

ఇంగ్లండ్ బౌలర్లను బెంబేలెత్తించిన యువ క్రికెటర్

జైస్వాల్

ఫోర్లు, సిక్సర్లతో మెరుపు శతకం



సెంచరీ అనంతరం అభివాదం చేస్తున్న జైస్వాల్

యశస్వి జైస్వాల్

179* (257)

5 (సిక్సర్లు)

17 (ఫోర్లు)

విశాఖపట్నం (స్పోర్ట్సు), ఫిబ్రవరి 2: భారత్, ఇంగ్లండ్ మధ్య శుక్రవారం నగరంలోని ఏసీఏ- వీడీసీఏ స్టేడియంలో ప్రారంభమైన రెండో టెస్ట్ తొలిరోజు ఆటను ప్రేక్షకులు బాగానే ఎంజాయ్ చేశారు. కెప్టెన్ రోహిత్‌శర్మ, లోకల్ బాయ్ శ్రీకర్ భరత్ నిరాశపరిచినా యశస్వి జైస్వాల్ ఫోర్లు, సిక్సర్లతో ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుకుపడి భారీ సెంచరీ (175) చేశాడు.



యశస్వి జైస్వాల్‌ను అభినందిస్తున్న ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్



నిరాశపరిచిన భరత్

అవుటైన అనంతరం పెవిలియన్‌కు భరత్

- నిరాశపరిచిన కెప్టెన్ రోహిత్ శర్మ లోకల్ బాయ్ శ్రీకర్ భరత్
- క్రీడాభిమానులను అలరించిన టెస్ట్ తొలిరోజు ఆట
- ఊహించిన దానికంటే ఎక్కువగానే హాజరైన ప్రేక్షకులు

టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే సారథి రోహిత్‌శర్మ (14) తొలి బంతి నుంచి అతి జాగ్రత్తగా ఆడుతూ కేవలం సింగిల్స్‌కే పరిమితం అయ్యాడు. సుమారు 70 నిమిషాలపాటు క్రీజులో ఉన్న రోహిత్ శర్మ...41 బంతులను ఎదుర్కొని కేవలం 14 పరుగులు చేసి స్పిన్నర్ షోయిబ్ బషీర్ బౌలింగ్‌లో పోప్ క్యాచ్ పట్టడంతో తొలి వికెట్‌గా అవుటయ్యాడు. రోహిత్ శర్మ స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన శుభమన్ గిల్ (34) ధాటిగా ఆడి స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. లూజు బాల్స్‌ను బౌండరీలకు తరలించి క్రీడాభిమానులను హుషారెత్తించాడు. వికెట్ల ముందు నిలదొక్కుకుంటున్న సమయంలో అండర్సన్ వేసిన షార్ట్ బాల్ బ్యాట్‌ను తాకి కీపర్ చేతులోకి వెళ్లడంతో రెండో ... మిగతా 6వ పేజీలో

స్టేడియంలో అభిమానుల కోలాహలం



బాలుర గురుకులానికి ప్రిన్సిపాల్‌గా మహిళ



- నిబంధనలకు విరుద్ధంగా నియామకం
- బాలుర గురుకులానికి పురుషులను, బాలికల గురుకులానికి మహిళలను మాత్రమే నియమించాలని గత ఏడాది ఆదేశాలు
- అందుకు విరుద్ధంగా ఇప్పుడు నిర్ణయం... పైరవీలే కారణం

విశాఖపట్నం, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): నగర పరిధిలోని శ్రీకృష్ణాపురంలో గల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం (బాలుర) ప్రిన్సిపాల్‌గా ఓ మహిళను నియమించడం వివాదాస్పదమవుతోంది. ఉన్నత స్థాయిలో లాబీయింగ్ చేయించడంతో నిబంధనలకు విరుద్ధంగా ఈ నియామకం జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

గురుకులాల్లో బాలురు ఉండే చోట పురుష అధికారులు, బాలికలు ఉండే చోట మహిళా అధికారులు ఉండాలన్న నిబంధనను సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు గత ఏడాది తీసుకువచ్చారు. ఈ మేరకు సర్క్యులర్‌ను విడుదల చేయడంతోపాటు అందుకు అనుగుణంగా బదిలీలు కూడా చేశారు. సాధారణంగా ఏడాది కంటే తక్కువ సర్వీస్ ఉన్న వారికి బదిలీల నుంచి మినహాయింపు ఇచ్చేందుకు అవకాశం ఉన్నప్పటికీ...అందుకు కూడా అంగీకరించలేదు. అయితే ఇప్పుడు ఆ ఆదేశాలను ఉల్లంఘిస్తూ శ్రీకృష్ణపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం (బాలుర) ప్రిన్సిపాల్‌గా ఒక మహిళను నియమించారు. గత నెలలో ఆమె బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆమె అదేచోట టీచర్‌గా పనిచేశారు. కాబట్టి, ఏరికోరి మరీ అక్కడే పోస్టింగ్ తెచ్చుకున్నట్టు చెబుతున్నారు. ఇందుకోసం భారీ మొత్తంలో చేతులు మారాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఆమెకు పోస్టింగ్ ఇవ్వాలంటే కొమ్మాది, అనకాపల్లి జిల్లా కోనాం, నక్కపల్లి, నర్సీపట్నం గురుకులాల్లో ప్రిన్సిపాల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆయా స్థానాలను భర్తీ చేయకుండా నగర పరిధిలో ఉన్న గురుకులానికి ఆమె కేటాయించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 189 గురుకులాలు ఉండగా, ఒక్క శ్రీకృష్ణాపురం గురుకులంలో మినహా ఎక్కడా నిబంధనలకు విరుద్ధంగా ప్రిన్సిపాల్ పని చేయడం లేదు. దీనిపై ఉన్నతాధికారులకు పలువురు ఫిర్యాదు చేసినట్టు చెబుతున్నారు. ఈ వ్యవహారంపై సదరు ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా..స్పౌజ్ కోటాలో చేరినట్టు వెల్లడించారు.

అనకాపల్లి ఎంపీ ఇప్పుడు ఏమంటారో..?

- రైల్వే జోన్‌కు మొదటి వారంలో శంకుస్థాపన చేయనున్నట్టు గత నెల 22న ప్రకటన
- అసలు భూమే అప్పగించలేదన్న రైల్వే మంత్రి

విశాఖపట్నం, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): 'వచ్చే నెల మొదటి వారంలో విశాఖపట్నం రైల్వే జోన్‌కు శంకుస్థాపన' అంటూ అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి గత నెల 22న ప్రకటించారు. అంతకు ముందురోజు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అనకాపల్లిలో సమావేశం ఏర్పాటు చేసి పోలవరం పూర్తి చేయలేదు..రైల్వే జోన్ ఏమైందో తెలియదు?...అంటూ వైసీపీ పాలనను విమర్శించారు. దానికి కౌంటర్ ఇవ్వాలని తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఆదేశాలు అందడంతో అనకాపల్లి ఎంపీ ఆ మరుసటిరోజే రైల్వే జోన్‌పై ప్రకటన ... మిగతా 6వ పేజీలో

ఎంపీ సీటు... వైసీపీలో హీటు

'అనకాపల్లి'పై కొలిక్కిరాని కసరత్తు



గుడివాడ అమర్‌నాథ్ | సత్యవతి | పిల్లా రమాకుమారి

- ఇన్‌చార్జి నియామకంపై గందరగోళంలో అధిష్ఠానం
- తరచూ మారుతున్న పేర్లు
- పిల్లా రమాకుమారికి టికెట్ అంటూ గత నెలలో ప్రచారం
- తాజాగా తెరపైకి మంత్రి అమర్‌నాథ్ పేరు
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఇద్దరు ఎమ్మెల్యేలు
- అమర్‌కు ఎంపీ టికెట్ ఇవ్వొద్దని అధిష్ఠానానికి విజ్ఞప్తి
- మరోవైపు మళ్లీ తనకే ఇస్తారని ఎంపీ సత్యవతి ధీమా
- మరో ఇద్దరు నేతలు కూడా ప్రయత్నాలు

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి) రాష్ట్రంలో మూడింట రెండు వంతుల లోక్‌సభ స్థానాలకు సమన్వయర్తలను (వారే అభ్యర్థులుగా చెబుతున్నారు) నియమించిన వైసీపీ అధిష్ఠానం 'అనకాపల్లి'పై మాత్రం ఇంకా కసరత్తు చేస్తూనే ఉన్నట్టుంది. సామాజిక సమీకరణలు, ఆర్థిక స్థోమత, ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ తరపున పోటీ చేసే అభ్యర్థి...తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని తమ అభ్యర్థిని ఎంపిక చేయాలని వైసీపీ భావిస్తున్నట్టు తెలిసింది. ఇటీవల ఇద్దరు, ముగ్గురి పేర్లు పరిశీలనలోకి వచ్చినప్పటికీ, తాజాగా స్థానిక ఎమ్మెల్యే అయిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పేరు తెరపైకి వచ్చింది.

సిట్టింగ్‌లతో పాటు ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నట్టు ఇప్పటికే గుర్తించిన వైసీపీ అధిష్ఠానం అభ్యర్థులను మారిస్తే కొంతవరకూ ప్రతికూలత తగ్గుతుందని భావిస్తోంది. అందులో భాగంగానే పాయకరావుపేటలో సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్ల బాబూరావును తప్పించి విజయనగరం జిల్లా రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులును, అనకాపల్లిలో ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ బదులు కశింకోట మండలానికి చెందిన మలసాల భరత్‌కుమార్‌ను సమన్వయకర్తలుగా నియమించిన విషయం తెలిసిందే. ఇక ఎలమంచిలి, చోడవరం స్థానాల్లో కూడా కొత్త ఇన్‌చార్జులు వస్తారని ప్రచారం జరిగింది. ఇదిలావుండగా రాష్ట్రంలో 25 లోక్‌సభ స్థానాలు ఉండగా, వైసీపీ అధిష్ఠానం శుక్రవారం నాటికి ఆరు విడతల్లో 16 స్థానాలకు ఇన్‌చార్జులను ప్రకటించింది. వీటిలో ఉత్తరాంధ్రలోని ఐదింటిలో మూడు స్థానాలు ఉన్నాయి. కానీ అనకాపల్లి ఇన్‌చార్జి నియామకంపై పార్టీ పెద్దలు ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. దీంతో టికెట్ ఆశిస్తున్న వారిలో ఉత్కంఠ కొనసాగుతున్నది.

ఎంపీ బరిలో గుడివాడ అమర్?

ప్రస్తుత ఎంపీ డాక్టర్ సత్యవతి పనితీరు బాగోలేదని అధిష్ఠానం నిర్వహించిన సర్వేలో తేలడంతో వేరొకరికి అవకాశం ఇస్తారంటూ పార్టీలో జోరుగా ప్రచారం ... మిగతా 6వ పేజీలో

బదిలీపై వచ్చిన తహసీల్దార్లకు పోస్టింగ్స్

- కలెక్టరేట్ ఏవోగా దేవప్రసాద్

విశాఖపట్నం, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): బదిలీల్లో భాగంగా ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి విశాఖపట్నం జిల్లాకు వచ్చిన 20 మంది తహసీల్దార్లకు కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున శుక్రవారం పోస్టింగ్‌లు ఇస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ములగాడ తహసీల్దార్ డి.వీరభద్రరావును తొలుత శ్రీకాకుళం జిల్లాకు బదిలీ చేసినా జూన్ 30వ తేదీలోపు ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో ఆయన బదిలీని రద్దు చేసి వీఎంఆర్డీఏ భూ సేకరణ విభాగం ప్రత్యేక తహసీల్దార్‌గా నియమించారు. ఇక పాలనాపరమైన సర్దుబాటు కోసం మహారాణిపేట తహసీల్దార్ టి.ఆనందకుమార్‌ను కలెక్టరేట్‌లో భూసంస్కరణల విభాగానికి బదిలీ చేశారు. ఇతర జిల్లాల నుంచి వచ్చిన బీఎస్ దేవప్రసాద్‌ను కలెక్టరేట్ పాలనాధికారిగా ('ఏ' సెక్షన్ సూపరింటెండెంట్)గా నియమించారు. ఇంకా టి.రామకృష్ణను కలెక్టరేట్‌లో మెజిస్టీరియల్ సూపరింటెండెంట్‌గా, బి.నీలకంఠరావును భూవిభాగం సూపరింటెండెంట్‌గా, డి.రవిని ఎన్నికల విభాగం సూపరింటెండెంట్‌గా, పి.అప్పలరాజును విశాఖ ఆర్డీఓ కార్యాలయం ఏఓగా, వి.రామస్వామిని భీమిలి ఆర్డీఓ కార్యాలయం ఏఓగా నియమించారు. అలాగే ఎస్.వెంకటరావును పెందుర్తి తహసీల్దార్‌గా, జి.హేమంత్‌కుమార్‌ను ఆనందపురం, శ్రీనివాసమిశ్రాను విశాఖ రూరల్, సీహెచ్ బంగార్రాజును పద్మనాభం, జె.భాస్కరరావును పెదగంట్యాడ, టి.గోవిందను భీమునిపట్నం, పి.విజయభాస్కర్‌ను గోపాలపట్నం, జి.శ్రీరామమూర్తిని సీతమ్మధార, ఎస్.శివన్నారాయణను ములగాడ, ఎన్వీ రమణను మహారాణిపేట తహసీల్దార్‌గా నియమించారు. ఎం.భుజంగరావును కలెక్టరేట్‌లో భూ పరిరక్షణ విభాగం తహసీల్దార్‌గా, ఎస్.భాస్కరరావును జీవీఎంసీ ఎస్టేట్ అధికారిగా, వై.జయలక్ష్మిని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో నియమించారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు,
9985411639
ఆంధ్రజ్యోతి దినపత్రిక చందాదారులుగా చేరాలన్నా, పత్రిక సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెంబరుకు సంప్రదించగలరు.
9985411029

కోట్లు కొల్లగొడుతున్న సైబర్ నేరగాళ్లు



- అపహరణకు గురవుతున్న మొత్తం ఏటేటా పెరుగుదల
- కేసుల ఛేదనలో చతికిలపడుతున్న పోలీసులు
- దర్యాప్తునకు అవసరమైన సాఫ్ట్‌వేర్, టూల్స్ కొరత
- నిర్వహణకు నిధుల్లేక మూలకు చేరిన ల్యాబ్‌లోని పరికరాలు
- అప్‌గ్రేడ్ చేయకుండా వదిలేసిన ప్రభుత్వం
- అధికారుల హామీలు ఆచరణకు నోచుకోని వైనం

గతమూడేళ్లలో నమోదైన సైబర్ కేసులు వివరాలు

సంవత్సరం	కేసులు	పోగొట్టుకున్న సొత్తు	రికవరీ చేసిన మొత్తం
2021	279	రూ.9.32 కోట్లు	రూ.1.46 లక్షలు
2022	610	రూ.16.33 కోట్లు	రూ.37.55 లక్షలు
2023	410	రూ.31.79 కోట్లు	రూ.20.91 లక్షలు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి) సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని రూ.కోట్లు కొల్లగొడుతున్నారు. నగరంలో బాధితులు ఏటేటా పెరుగుతున్నారు. ఇటుచూస్తే...సైబర్ కేసుల దర్యాప్తునకు వీలుగా ఏర్పాటుచేసిన ల్యాబ్ నిర్వహణకు నిధులు లేకపోవడంతో పరికరాలు మూలకు చేరాయి. ల్యాబ్‌లో ఉన్న పరికరాలను ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా అప్‌గ్రేడ్ చేస్తామన్న పోలీస్ ఉన్నతాధికారుల హామీ ఆచరణలోకి రావడంలేదు. దీంతో సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయడంలో నగర పోలీసులు చతికిలపడుతున్నారు.

సైబర్ నేరగాళ్లు రకరకాలుగా మోసం చేస్తుంటారు. బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని, ఖాతా బ్లాక్ అయిందని, ఏటీఎం కార్డు అప్‌డేట్ చేయాలని అడుగుతుంటారు. నిజంగా బ్యాంకు నుంచే మాట్లాడుతున్నారనే భావనతో అమాయకులు బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు వివరాలను సైబర్ నేరగాళ్లకు ఇస్తున్నారు. అలాగే లాటరీ గెలుచుకున్నారని, తక్కువ ధరకే ఇంటి సామగ్రి, వాహనాల విక్రయం, పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో కూడా సైబర్ నేరగాళ్లు మోసం చేస్తుంటారు. ఒక తరహా మోసంపై ప్రజల్లో అవగాహన ఏర్పడితే...మరొక కొత్త వ్యూహంతో వస్తారు. దీనిపై పోలీసులు ఎన్ని రకాలుగా ప్రజలను చైతన్యపరిచినా పెద్దగా ఫలితం ఉండడం లేదు. సైబర్ మోసాలకు గురైనవారిలో నిరక్షరాస్యులు, నిరుద్యోగులతోపాటు ఉన్నత చదువులు చదువుకున్నవారు, ఉన్నతోద్యోగాలు కూడా ఉంటున్నారు. నగరంలో కేసుల సంఖ్యతోపాటు బాధితులు పోగొట్టుకుంటున్న మొత్తం కూడా ఏటేటా పెరుగుతోంది. 2021లో 279 కేసులు నమోదవ్వగా బాధితుల ఖాతాల నుంచి రూ.9.32 కోట్లు, 2022లో 610 కేసులు నమోదవ్వగా రూ.16.33 కోట్లు సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు. 2023లో 410 కేసులు నమోదవ్వగా బాధితులు పోగొట్టుకున్న మొత్తం ఏకంగా రూ.31.79 కోట్లకు చేరింది.

కేసులు ఛేదనలో పోలీసులు చతికిలపాటు

సైబర్ మోసాలకు సంబంధించిన కేసులను ఛేదించడంలో పోలీసులు చతికిలపడుతున్నారు. 2021లో సైబర్ నేరగాళ్లు రూ.9.32 కోట్లు ... మిగతా 6వ పేజీలో



ప్రమాదానికి గురైన కారు

బీచ్‌రోడ్డులో అదుపుతప్పిన కారు

- సీతకొండ మలుపు వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న వైనం
- యువకుడు మృతి, మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

సాగర్‌నగర్, ఆరిలోవ, ఫిబ్రవరి 2: బీచ్‌రోడ్డులో చోటుచేసుకుంటున్న వరుస ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. కొద్దిరోజుల కిందట జూపార్కు సమీపంలో రోడ్డు రోలర్ ఢీకొని ఇద్దరు చనిపోయారు. ఆ సంఘటనను మరవకముందే దానికి కాస్తదూరంలో విశాఖవేలీ కూడలి దాటిన తరువాత సీతకొండ మలుపులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు మృతిచెందాడు. మరో ముగ్గురు యువకులు గాయపడ్డారు. ద్వారకా నగర్ స్టేషన్ ట్రాఫిక్ సీఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం...దొండపర్తికి చెందిన జీరు పూర్ణారెడ్డి (23), జీరు రాము (26), బోర వంశీరెడ్డి (27), నీలాపు సాయి (26) కారులో తెల్లవారుజామున సాగర్‌నగర్ వైపు నుంచి బీచ్‌రోడ్డులో వేగంగా సిటీలోకి వస్తున్నారు. విశాఖవేలి కూడలి దాటిన తరువాత మలుపులో కారు అదుపుతప్పి డివైడర్ పైకి ఎక్కి బలంగా విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. దీంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. కారు నడుపుతున్న పూర్ణారెడ్డి తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. రాము, వంశీరెడ్డి, సాయి తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. పూర్ణారెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు చెబుతున్నారు. ఆ సమయంలో బీచ్‌రోడ్డులో వాకర్స్ ఎవరూ లేకపోవడం వల్ల పెనుప్రమాదం తప్పింది. ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నగరానికి చెందిన పూర్ణారెడ్డి దుబాయ్‌లో ఉద్యోగం చేస్తున్నట్టు తెలిసింది. ఇటీవల కుటుంబ సభ్యులను చూసేందుకు వచ్చాడు. మిగిలిన ముగ్గురూ నగరంలో వేర్వేరు పనులు చేసుకుంటున్నారు.



జీరు పూర్ణారెడ్డి (ఫైల్ ఫొటో)

14వ వార్డులో 'జనంలోకి జనసేన'



సీతమ్మధారలో ప్రచారం చేపడుతున్న జనసేన ఇన్‌చార్జి ఉషాకిరణ్, నాయకులు

సీతమ్మధార, ఫిబ్రవరి 2: సీతమ్మధారలో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని ఆ పార్టీ 14వ వార్డు అధ్యక్షుడు ఇ.కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో అమలుచేయనున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రస్తుతం రాష్ట్రంలో తుగ్లక్ పాలన సాగుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలు లేక యువత పక్క రాష్ట్రాలకు వెళ్తున్నారన్నారు. ఈపరిస్థితి మారాలంటే ఎన్నికల్లో జనసేన,టీడీపీ కూటమిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నాయకులు సంకు వెంకటేశ్వరరావు, గోపి కళ్యాణం, భాస్కర్, సనపల శివసాగర్, నాగమణి, ఎల్లాజి, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లలో డీఆర్ఎం తనిఖీలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 2: వాల్తేరు డివిజన్ పరిధిలోని శివలింగపురం స్టేషన్ యార్డులో డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ శుక్రవారం భద్రతా తనిఖీలు చేపట్టి ఆడిట్ నిర్వహించారు. దీనిలో భాగంగా యార్డు లేఅవుట్, ట్రాక్‌లు, రిలే గది, ఇతర భద్రతా అంశాలను పరిశీలించారు. అలాగే,ఓవర్ హెడ్ ఎక్యూప్‌మెంట్ (ఓహెచ్‌ఈ), పాయింట్లు, లెవెల్ క్రాసింగ్‌లు, ట్రాక్ సర్క్యూట్‌లకు సంబంధించి భద్రతా అంశాల నిర్వహణపై తనిఖీలు చేశారు. స్టేషన్ సిబ్బందితో పలు అంశాలపై సమీక్షించారు. అనం తరం లక్కవరపు స్టేషన్, బైడా స్టేషన్లలో పర్యటించి ప్లాట్‌ఫామ్‌లు, వెయిటింగ్ హాల్స్ నిర్వహణతో పాటు ప్రయాణికుల సదుపాయాలపై ఆరా తీశారు.అధికారులున్నారు.

సీతమ్మధార తహసీల్దార్‌గా శ్రీరామమూర్తి



బాధ్యతలు స్వీకరించిన శ్రీరామమూర్తి

సీతమ్మధార, ఫిబ్రవరి 2: సీతమ్మధారలోని అర్బన్ రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌గా జి.శ్రీరామమూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన ఆనంద్ కుమార్ స్థానంలో మన్యం పార్వతీపురం కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీరామమూర్తి ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 2 : నిర్వహణ పనులు చేపడుతున్నందున శనివారం ఉదయం 9-30 నుంచి మధ్యాహ్నం 2-30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ బి.సింహచలం నాయుడు తెలిపారు. కైలాసపురం, కస్తూరినగర్, మధుసూదన్‌నగర్, సత్యసాయినగర్, దుర్గా కైలాసనగర్, సింగాలమ్మ పురం ప్రాంతాల వినియోగదారులు సహకరించాలన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం

» సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు

జ్ఞానాపురం, ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో మరోసారి ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. పైడిరాజు ఆరోపించారు. ఈమేరకు విశాఖ రైల్వేస్టేషన్ ప్రధాన ద్వారం వద్ద సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ముందుగా అల్లిపురంలోని పార్టీ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు విధివిధానాలు రూపొందించి కార్యక్రమాలు ప్రారంభిస్తారని, ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తారని ఎదురు చూసిన ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. పోలవరం ప్రాజెక్టు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలు, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం తదితర సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించకపోవడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అసమర్థతే కారణమని విమర్శించారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్నా ప్రతిపక్షాలూ మిన్నకుండటం దారుణమన్నారు. ఈ నాయకులు ఎస్.కె. రెహమాన్, కసిరెడ్డి సత్యనారాయణ, పి.చంద్రశేఖర్, ఎం.డి. బేగం, ఎ. దేముడమ్మ తదితరులు పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి

» టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్



మాట్లాడుతున్న మహ్మద్ నజీర్

మహారాణిపేట, ఫిబ్రవరి 2: ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రజలపై కక్ష్య సాధింపు కోసమే మరోసారి సిద్ధం అంటూ ఎన్నికలకు వస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్ విమర్శించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారన్నారు. ఇప్పటికే రూ. 11 లక్షల కోట్లలు చేశారని, మరోసారి అధికారం ఇస్తే రూ. 25 లక్షల కోట్లు తెచ్చి అధోగతి పాలుచేస్తారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తారన్నారు. విశాఖలో రైల్వే జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 53 ఎకరాల స్థలం అందించలేకపోయిందన్నారు. ఈ విషయం రైల్వే శాఖ మంత్రి చెప్పారన్నారు. లక్షలాది రూపాయలతో హోర్డింగ్‌ల కోసం ఖర్చు పెడుతున్నారని, ఇవి ఎవరికి ఉపయోగమని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ చిన రహమాన్ , జపురుల్లా , షేక్ రహ్మతుల్లా, మహ్మద్ గౌస్ , పొడుగు కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలపై ఉద్యమం



వినతి పత్రం అందిస్తున్న యూనియన్ నాయకులు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 2: విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్, స్ట్రగుల్ కమిటీ నాయకులు ఆర్‌కేఎస్వీ కుమార్, సత్యారావు కోరారు. అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలోని కార్మిక శాఖ కార్యాలయంలో జాయింట్ కమిషనర్ (జేసీఎల్), డిప్యూటీ కమిషనర్ (డీసీఎల్)లకు శుక్రవారం ఈ మేరకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, పీస్‌రేటు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని, పీస్ రేటు విధానాన్ని రద్దు చేస్తామని, దళారులు లేకుండా డైరెక్టు పేమెంట్ ఇస్తామన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీలు అమలుకాలేదన్నారు. ఈ నేపథ్యంలో ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 8వ తేదీన అన్ని సర్కిల్ కార్యాలయాల వద్ద ధర్నాలు, 12న విజయవాడలో రిలే నిరాహార దీక్షలు చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు.

అర్థవంతమైన బోధనకు శిక్షణ తరగతులు దోహదం

కంచరపాలెం, ఫిబ్రవరి 2 : నగరం పరిధిలోని ఉన్నత పాఠశాలల్లోని గణితం, సైన్స్ ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు స్టిమ్యులేషన్ (అనుకరణ) శిక్షణ తరగతులు శుక్రవారం జీవీఎంసీ కేడీపీఎం పాఠశాలల్లో ప్రారంభమయ్యాయి. గణితం, ఫిజిక్స్, బయాలజీ సబ్జెక్టుల్లో ఈ శిక్షణను అందించనున్నారు. ఈ శిక్షణ ద్వారా ఆగ్‌మెంటెడ్ రియాలటీ (ఏఆర్), వర్చువల్ రియాలటీ (వీఆర్) వంటి అంశాలతో విద్యార్థులకు ప్రయోగ దృశ్యాలను వివరించడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం గణితం, శనివారం ఫిజికల్ సైన్స్, సోమవారం బయలాజీ సబ్జెక్టు టీచర్లకు శిక్షణను అందించనున్నారు. ఈసందర్భంగా ఎంఈవో రామారావు మాట్లాడుతూ, విద్యార్థులకు విజ్ఞానాన్ని మరింత చేరువచేయడానికి ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుమతీబాయి, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ఏఎంవో డా.జి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

దుర్గాలమ్మ ఆలయానికి భక్తుల తాకిడి

పూర్ణామార్కెట్, ఫిబ్రవరి 2: గ్రేటర్ 35వ వార్డు దుర్గాలమ్మ అమ్మవారి దర్శనానికి భక్తులు శుక్రవారం అధిక సంఖ్యలో వచ్చారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భక్తులకు అన్నసమారాధనను బ్రహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ఆర్థిక సాయంతో చేపట్టారు. కార్పొరేటర్ విల్లూరిభాస్కరరావు, దుర్గాలమ్మ ట్రస్ట్‌బోర్డు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను ముంచేసిన వైసీపీ ప్రభుత్వం

» బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్‌రాజు

కంచరపాలెం, ఫిబ్రవరి 2: ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఎన్నికల ముందు చెప్పి గత నాలుగున్నరేళ్లలో ఒక్క ఉద్యోగం భర్తీచేయని ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు విమర్శించారు. జీవీఎంసీ 55వ వార్డు రెడ్డికంచరపాలెంలో ఆయన శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ ఏటా జనవరిలో ఉద్యోగాలను భర్తీచేస్తామని, మద్య నిషేధం అమలు చేస్తామని ప్రగల్భాలు పలికారన్నారు. అధికారం చేపట్టాక ఉద్యోగాల భర్తీనే మరిచిపోయారని ఎద్దేవా చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు ఆచితూచి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. బీజేపీ ఉత్తర ఇన్‌చార్జి సురేష్‌బాబు, పార్వతి, రంగు ముద్ర రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థులపై ఒత్తిడి లేకుండా చూడాలి

» బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి



మాట్లాడుతున్న కేసలి అప్పారావు

మహారాణిపేట, ఫిబ్రవరి 2: పిల్లలపై పరీక్షలపై ఒత్తిడిలేకుండా చూడాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్, కేసలి అప్పారావు, సభ్యుడు గుండు సీతారాం సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ వాత్సల్య పథకం కింద శుక్రవారం జైల్ రోడ్డు శ్రీచైతన్య పాఠశాల ప్రాంగణంలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు 'ఆందోళన వద్దు.. ప్రశాంతతో పరీక్షలు ముద్దు' పేరిట సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మార్కులు, ర్యాంక్‌ల కోసం ప్రణాళికా బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థుల్లో ఆందోళన, అభద్రతా భావంలేకుండా ముందస్తుగా నిపుణులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో చైతన్య సంస్థల ఏజీఎం ఎంవీ సురేష్ , ఎంఆర్ఎల్ రాధ, పైడపు నాయుడు, బీహెచ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జేసీపీగా పకీరప్ప బాధ్యతల స్వీకరణ



సీపీ రవిశంకర్‌కు పుష్పగుచ్ఛమిస్తున్న పకీరప్ప

మహారాణిపేట, ఫిబ్రవరి 2: విశాఖ నగర జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీసుగా కే పకీరప్ప శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమిషనరేట్ కార్యాలయంలో కమిషనర్ ఏ రవిశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు 2011 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన పకీరప్ప ఎస్పీ (సీఐడీ) పనిచేస్తూ.. బదిలీపై ఇక్కడకు జేసీపీగా వచ్చారు.

మునిసిపల్ టీచర్లకు సర్వీస్ రూల్స్ విడుదల చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘువర్మ

సిరిపురం, ఫిబ్రవరి 2 : మునిసిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ విడుదల చేసి పదోన్నతులు, బదిలీలుచేపట్టాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ డిమాండ్ చేశారు. శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీటీఎఫ్ విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్తగా మునిసిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షుడు కాటూనా శ్రీనివాస్, పూర్వ కార్యదర్శి బి. వెంకటపతిరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమరాన త్రినాథ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవో నెంబరు 117 రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తమలాల రామకృష్ణారావు, ఏపీటీఎఫ్ అనకాపల్లి అధ్యక్షుడు కేఎల్ఎన్ ధర్మారావు, అల్లూరి జిల్లా అధ్యక్షుడు ఆర్.జగన్ మోహన్, సీహెచ్ దుర్గాప్రసాద్, ఎస్.పెద్దినాయుడు, కరుణాకర్ ఉన్నారు.

టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్ డైరీ ఆవిష్కరణ



అసోసియేషన్ డైరీ ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ విద్యుల్లత

డాబాగార్డెన్స్, ఫిబ్రవరి 2: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ-2024ను టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ ఆర్జే విద్యుల్లత మంగళగిరిలోని ఓహెల్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సిబ్బంది చక్కటి పనితీరు చూపాలన్నారు. రాష్ట్రంలో చాలా పురపాలకసంఘాల పరిధిలో రోడ్ల విస్తరణలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది చురుగ్గా పాల్గొంటున్నారన్నారు. సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్లానింగ్ ఉద్యోగులందరూ ప్రభుత్వానికి పూర్తి సహకరిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగప్రసాద్, వెంకట్రావు, నాయుడు, వైవీ రమణ, వసీమ్ బేగ్, కృష్ణ, కిషోర్‌కుమార్, హరిదాసు, వివిధ పురపాలక సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి ఎంపీ ఇప్పుడు ఏమంటారో..?

... 5వ పేజీ తరువాయి

చేశారు. అంటే ఇది ఈ వారంలోనే జరగాలి. కానీ గురువారం ఢిల్లీలో స్వయంగా రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ రైల్వే జోన్‌కు రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇవ్వడం లేదని ప్రకటించారు. జోన్‌పై ఏమైనా అడగాలంటే...ఏపీ రాష్ట్ర ప్రభుత్వాన్నే అడగాలని సూచించారు. అంటే ఇప్పటివరకూ భూముల అప్పగింత కార్యక్రమమే కొలిక్కిరాలేదని అర్థమవుతోంది. మరి అనకాపల్లి ఎంపీ ఈ వారంలో జోన్‌కు ఎవరితో, ఎక్కడ శంకుస్థాపన చేయిస్తారో చెప్పాల్సి ఉంది.

అనకాపల్లి, విశాఖల్లో ఎక్కడైనా పోటీకి ఓకే

» ఉత్తరాంధ్ర సమస్యల పరిష్కారమే నా అజెండా

» జనసేన నాయకుడు కొణతాల రామకృష్ణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఏ బాధ్యతలు అప్పగిస్తే వాటిని చేపట్టడానికి సిద్ధంగా ఉన్నానని, ఎటువంటి షరతులు లేకుండానే ఆ పార్టీలో చేరానని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ వెల్లడించారు. ఆయన దసపల్లా హోటల్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పోలవరం నిర్మాణం పూర్తయితే ఉత్తరాంధ్రాకు మేలు జరుగుతుందని, ఎనిమిది లక్షల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. దీనికి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఉపయోగపడుతుందన్నారు. స్టీల్‌ప్లాంటుని ఆంధ్రులు పోరాడి సాధించుకున్నా, ఇప్పుడు భారత దేశ సంపద అని ప్రజా ఉద్యమం ద్వారానే దానిని కాపాడుకోగలుగుతామన్నారు. అన్ని పార్టీలను ఒక తాటిపైకి తీసుకువచ్చి కేంద్రంతో పోరాడి సాధించుకోవలసి ఉందన్నారు. రైల్వే జోన్ ప్రకటించినా పనులు ప్రారంభించకపోవడం, ప్రత్యేక హోదా అమలు చేయకపోవడం వంటివి అధికార పార్టీ వైసీపీ వైఫల్యంగా అభిప్రాయపడ్డారు. మెట్రో రైలు ప్రాజెక్టుకు డీపీఆర్‌ను కూడా కేంద్రానికి సమర్పించలేకపోయారని కొణతాల అసంతృప్తి వ్యక్తంచేశారు. ఉత్తరాంధ్రాలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, రైల్వే జోన్, స్టీల్‌ప్లాంటు ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా చేయడం అనే లక్ష్యాల కోసం పనిచేస్తానని చెప్పగా పవన్‌కల్యాణ్ పార్టీ తరఫున పోరాడదామని భరోసా ఇచ్చారన్నారు. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం తనకు ఇష్టమని, ప్రస్తుతం అదే పనిలో ఉన్నానన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయరా?...అని పలువురు ప్రశ్నించగా, పార్టీ అధినేత ఆదేశిస్తే చేస్తానన్నారు. ఎక్కడి నుంచి బరిలో దిగుతారు? ఎంపీగా చేస్తారా? ఎమ్మెల్యేగా పోటీ చేస్తారా? అని ప్రశ్నిస్తే...విశాఖపట్నం, అనకాపల్లిల్లో ఎక్కడి నుంచైనా తనకు అభ్యంతరం లేదన్నారు. ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగిన తనకు విశాఖపట్నం సొంతూరు అని చెప్పుకోవలసి రావడం బాధగా ఉందన్నారు.

బాకీల 'బావ'

- కొత్త వ్యక్తిగా పరిచయం.. ఇంట్లో మనిషిగా స్నేహం
- 'బావ..' అంటూ బంధుత్వం
- మొదట అప్పు తీసుకుని వడ్డీ సహా చెల్లింపు.. తర్వాత రూ. లక్షల్లో టోకరా
- విజయవాడకు చెందిన ఓ బాధితుడు ఆత్మహత్య
- నిందితుడు విశాఖలోని మధురవాడ వాసి

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : స్నేహంపేరిట మచ్చికచేసుకుని మోసగిస్తున్న వ్యక్తి ఉదంతం ఇది.. వివరాలివి.. విశాఖపట్నంలోని మధురవాడకు చెందిన ఆదర్ల వెంకటరెడ్డి నిత్యం వివిధ నగరాలకు తిరుగుతుంటాడు. తన కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొంతమందితో పరిచయం పెంచుకుంటాడు. నెల రోజుల పాటు స్నేహంగా మాట్లాడిన తర్వాత అవతలి వ్యక్తులను 'బావ' అని సంబోధిస్తాడు. నెమ్మదిగా వారి ఇళ్లకు వెళ్లడం మొదలుపెడతాడు. ఆ తర్వాత కొన్నిరోజులకు ఆ ఇంట్లోనే భోజనం చేస్తాడు. కుటుంబ సభ్యులందరితో పరిచయం పెంచుకుంటాడు. ఆ తర్వాత తనకు సమస్య వచ్చిందని చెప్పి రూ.3 లక్షల నుంచి రూ. 4 లక్షలు అప్పుగా తీసుకుంటాడు. గడువు నాటికి తీసుకున్న మొత్తానికి మరో రూ.లక్షను కలిపి వారి చేతుల్లో పెడతాడు. ఈవిధంగా రెండు, మూడుసార్లు చేయడం ద్వారా అప్పు ఇచ్చిన వారిలో నమ్మకాన్ని కలిగిస్తాడు. ఇచ్చిన డబ్బు వెనక్కి రావడంతో పాటు అదనంగా ఎంతో కొంత వస్తుండడంతో వెంకటరెడ్డిని చాలామంది నమ్మారు. ఇలా ఒక వ్యక్తితో పరిచయం పెంచుకుని తక్కువ ధరకు విశాఖలో ఇనుము, ఇసుక ఇప్పిస్తానని చెప్పి రూ.2 కోట్ల వరకు వసూలు చేసి ఇప్పుడు జంప్ అయ్యాడు. ఇలా వెంకటరెడ్డి చేసిన మోసానికి ఓ వ్యక్తి కొన్నాళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. తన చావుకు ఆదర్ల వెంకటరెడ్డి కారణమంటూ లేఖ కూడా రాశాడు.

ప్రముఖులతో ఫొటోలు: వెంకటరెడ్డి తనను తాను బడావ్యక్తిగా చూపించుకునేందుకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను ఉపయోగించుకున్నాడు. ప్రముఖులు, రాజకీయ నేతలతో దిగిన ఫొటోలను అందరికీ చూపించే వాడు. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి భార్య పోలీసులను ఆశ్రయించిన తర్వాత వెంకటరెడ్డి వ్యవహారాలు బయట కొచ్చాయి.బాధితులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నట్టు తెలుస్తోంది.

నృత్య పోటీల్లో సత్తాచాటిన కేవీ విద్యార్థిని రిషిక



అవార్డు అందుకుంటున్న రిషిక

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 2: తాటిచెట్లపాలెం. కేంద్రీయ విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని జి.రిషిక శాస్త్రీయ నృత్యంలో జాతీయస్థాయిలో సత్తా చాటింది. న్యూఢిల్లీలో విద్యా మంత్రిత్వ శాఖ, ఎన్‌సీఈఆర్‌టీ సంయుక్తంగా ఇటీవల నిర్వహించిన కళా ఉత్సవ్ పోటీల్లో నృత్య ప్రదర్శనకు ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం గెలుచుకుంది. ఆమెకు కేంద్రీయ విద్యాలయ సంగటన్ జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. విద్య, రక్షణ శాఖ మంత్రి రణరంజిత్ సింగ్ నుంచి బహుమతిని అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కమల్‌జిత్, ఉపాధ్యాయులు రిషికను అభినందించారు.

'జై'స్వాల్

... 5వ పేజీ తరువాయి

వికెట్‌గా పెవిలియన్‌కు చేరాడు.

బెంబేలెత్తించిన జైస్వాల్

మందకొడిగా సాగుతున్న భారత్ బ్యాటింగ్ స్వరూపాన్ని యశస్వి జైస్వాల్ మార్చేశాడు. బౌండరీలు, సిక్సర్లతో క్రీడాభిమానులను ఉర్రూతలూగించాడు. 89 బంతుల్లో ఆరు బౌండరీలు, ఒక సిక్సర్‌తో అర్ధసెంచరీ చేసిన జైస్వాల్...రెండో అర్ధ సెంచరీని కేవలం 17 బంతుల్లో పూర్తిచేశాడు. జైస్వాల్...101 బంతుల్లో 11 బౌండరీలు, మూడు సిక్సర్లతో తన కెరీర్‌లో రెండో టెస్ట్ సెంచరీ సాధించాడు. తొలిరోజు 93 ఓవర్లలో ఆరు వికెట్లకు 333 పరుగులు చేయగా, అందులో 179 పరుగులు జైస్వాల్ చేసినవే కావడం విశేషం. ఇంకా మిగిలిన వారిలో శ్రేయాస్ అయ్యర్ (27), పటీదర్ (32), అక్షరపటేల్ (27), కేఎస్ భరత్ (17) చేశారు. ఆట ముగిసే సమయానికి జైస్వాల్ భారీ అజేయ భారీ సెంచరీతో (179 నాటౌట్) నాటౌట్‌గా ఉన్నాడు.

నిరాశపరిచిన లోకల్ బాయ్ భరత్

సొంత గడ్డపై టెస్ట్ మ్యాచ్ ఆడుతున్న లోకల్ బాయ్ శ్రీకర్ భరత్ స్థానిక క్రీడాభిమానులను నిరుత్సాహపరిచాడు. అక్షర పటేల్ అవుటైన అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన భరత్‌కు ప్రేక్షకులు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. బషీర్ బౌలింగ్‌లో డీప్ మిడ్ వికెట్ మీదుగా పవర్‌ఫుల్ షాట్‌తో బౌండరీ కొట్టి ఖాతా తెరిచిన భరత్‌కు ప్రేక్షకుల నుంచి విశేష ప్రోత్సాహం అందింది. తర్వాత ఓవర్‌లో రెహన్ బౌలింగ్‌లో మిడ్ వికెట్ మీదుగా మరో బౌండరీ, బ్యాక్ కవర్ మీదుగా సిక్సర్ బాదడంతో గ్యాలరీలు హోరెత్తాయి. అయితే ఆ ఆనందం ఎక్కువసేపు నిలవలేదు. ఎక్కువ సేపు క్రీజులో నిలబడలేకపోయాడు. వ్యక్తిగత స్కోరు 17 పరుగుల వద్ద బషీర్ బౌలింగ్‌లో పాయింట్‌లో రెహన్ క్యాచ్ పట్టడంతో ఆరో వికెట్‌గా వెనుతిరిగాడు.

తొలిరోజు ఆటకు ఊహించిన దానికన్నా ఎక్కువ సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారు. టీ20, వన్డే మ్యాచ్‌లకు మాదిరిగా గ్యాలరీలన్నీ పూర్తిగా నిండకపోయినా దేశంలో ఇతర నగరాల్లో జరిగిన మ్యాచ్‌లకు హాజరైన ప్రేక్షకులతో పోల్చితే ఇక్కడ ఆదరణ ఎక్కువగా లభించిందని చెప్పవచ్చు. రెండు వేల మంది విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పించడం, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఏసీఏ పరిధిలోని క్లబ్ క్రికెటర్లకు ఉచిత పాస్‌లు జారీ చేయడంతో స్టేడియంలోని కొన్ని గ్యాలరీలలో ప్రేక్షకుల హడావుడి కనిపించింది. అలాగే దక్షిణ వైపు గల ఎం, ఎం-1 స్టాండ్స్ ప్రేక్షకులతో దాదాపు నిండిపోయాయి. మిగిలిన స్టాండ్స్‌లో కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో ప్రేక్షకులు కనిపించారు. జైస్వాల్ సెంచరీ పూర్తిచేసిన తర్వాత కొందరు ఇంటిముఖం పట్టారు.

కోట్లు కొల్లగొడుతున్న సైబర్ నేరగాళ్లు

... 5వ పేజీ తరువాయి

పోగొట్టుకుంటే పోలీసులు కేవలం రూ.1.46 లక్షలు మాత్రమే రికవరీ చేసి బాధితులకు అందించగలిగారు. 2022లో రూ.16.33 కోట్లు దోచుకుంటే అందులో కేవలం రూ.37.55 లక్షలు మాత్రమే రికవరీ చేసి బాధితులకు అందించగలిగారు. ఇక 2023లో రూ.31.79 కోట్లు తస్కరిస్తే అందులో కేవలం రూ.20.91 లక్షలు మాత్రమే రికవరీ చేయగలిగారు. సైబర్ క్రైమ్‌లో నిందితులను గుర్తించడం పోలీసులకు కష్టమైన పనే. దేశ, విదేశాల్లో ఎక్కడో ఉంటూ తప్పుడు ఐపీ అడ్రస్‌లు, బ్యాంకు ఖాతాలతో మోసాలకు పాల్పడడం వల్ల వారిని గుర్తించడం అంత సులభం కాదు. మోసపోయిన బాధితుడి బ్యాంకు ఖాతా నుంచి ఏ ఖాతాకు డబ్బులు బదిలీ అయ్యాయి...అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాయి...ఎక్కడ డ్రా చేశారు? లేదా ఎక్కడ ఆ డబ్బుతో పేమెంట్‌లు చేశారనేది తెలుసుకోవాలంటే కొన్ని రకాల ఇన్వెస్టిగేషన్ టూల్స్ అవసరం అవుతాయి. ఆ టూల్స్‌తోపాటు వాటిని సమర్థంగా ఉపయోగించేందుకు అవసరమైన పరికరాలతో కూడిన సైబర్ ల్యాబ్ కూడా ఉంటే సైబర్ నేరగాళ్లకు ముకుతాడు వేసేందుకు అవకాశం ఉంటుంది. 2016లో నగరానికి సైబర్ ల్యాబ్‌ను మంజూరుచేయడంతో కేసుల ఛేదన పోలీసులకు కొంత సులభతరమైంది. తర్వాత ఆయా టూల్స్‌ను అప్‌గ్రేడ్ చేయకపోవడం, కొత్త టూల్స్‌తోపాటు సాఫ్ట్‌వేర్ పరికరాలను కొనడానికి అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి అందకపోవడంతో ల్యాబ్‌ను పోలీసులు మూలనపడేయాల్సి వచ్చింది. కొత్తగా సీపీగా నియమితులైన వారంతా బాధ్యతలు చేపట్టినప్పుడు సైబర్ ల్యాబ్‌ను అప్‌గ్రేడ్ చేస్తామని, ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామంటూ ప్రకటిస్తున్నా, ఆచరణలో మాత్రం కనపడడం లేదు. ప్రస్తుత సీపీ రవిశంకర్‌అయ్యన్నార్ కూడా సైబర్‌ల్యాబ్‌ను అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని, దీనికోసం తాను అధిక ప్రాధాన్యం ఇస్తానని ప్రకటించారు. ఆయన బాధ్యతలు స్వీకరించి ఏడు నెలలు అవుతున్నా సైబర్‌ల్యాబ్ అప్‌గ్రేడ్ దిశగా అడుగు ముందుకు పడలేదు.

ఎంపీ సీటు... వైసీపీలో హీటు

... 5వ పేజీ తరువాయి

జరుగుతున్నది. ఎలమంచిలి మునిసిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారిని ఇన్‌చార్జిగా నియమించాలని గత నెలలో నిర్ణయించుకుని, ఆమెను తాడేపల్లికి పిలిపించుకొని చర్చలు చరిపారు. అయితే టీడీపీ అనకాపల్లి ఎంపీ టికెట్‌ను కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వనున్నట్టు ప్రచారం జరుగుతుండడంతో వైసీపీ పెద్దలు రమాకుమారి విషయంలో పునరాలోచనలో పడినట్టు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పేరు పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలావుండగా అనకాపల్లి ఎంపీ టికెట్‌ను మంత్రి అమర్‌కు సన్నిహితుడైన ఒక డాక్టర్‌తోపాటు వైసీపీలో కీలక పదవిలోఉన్న మరో నేత కూడా ఆశిస్తున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతున్నది. మరోవైపు సిట్టింగ్ ఎంపీ డాక్టర్ సత్యవతి..ఈసారి కూడా టికెట్ తనకు దక్కుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది.

అమర్‌కు ఎంపీ టికెట్ ఇవ్వొద్దు: మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు అనకాపల్లి ఎంపీ టికెట్ ఇవ్వొద్దని జిల్లాకు చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు పార్టీ అధిష్ఠానానికి స్పష్టం చేసినట్టు సమాచారం. సామాజిక సమీకరణల నేపథ్యంలో కాపులకు టికెట్ ఇవ్వాలనుకుంటే వేరొకరికి అవకాశం ఇవ్వాలని, ఎట్టి పరిస్థితుల్లో అమర్‌కు ఇవ్వొద్దని చెప్పినట్టు తెలిసింది. అమర్‌కు సొంత అసెంబ్లీ నియోజకవర్గంలోనే తీవ్ర వ్యతిరేకత వుందని, అటువంటప్పుడు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎలా నెట్టుకొస్తారని ప్రశ్నిస్తున్నారు. పార్టీ అధిష్ఠానం ఒకవేళ అమర్‌ను ఎంపీగా బరిలోకి దించితే తాము సహకరించేది లేదని జిల్లాకు చెందిన ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు తేల్చి చెప్పినట్టు సమాచారం.

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్
పెందుర్తి బ్రాంచి, విశాఖపట్నం. ఫోన్ : 0891-2764421

APPENDEX IV [RULE 8(1)]
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 క్రింద ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్, పెందుర్తి బ్రాంచి యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంటు) రూల్స్ 2002 అందలి రూల్ 3 తో కలిపి చదువవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఒక డిమాండు నోటీసు తేది 20-07-2022 న ఇచ్చియున్నారు. ఆ నోటీసు తేది నుండి 60 రోజుల లోపుగా రూ. 19,24,410/- (అక్షరములా పందొమ్మిది లక్షల ఇరవై నాలుగు వేల నాలుగు వందల పది రూపాయలు మాత్రమే) తేది 30-06-2022 నాటికి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు మరియు హామీదారులు 1) శ్రీమతి గండ్రెడ్డి అచ్చియ్యమ్మ, W/o. జి. పోలిపల్లి నాయుడు, 2) శ్రీ గండ్రెడ్డి శ్రీనివాసరావు, S/o. జి. పోలిపల్లినాయుడు, 3) శ్రీ గండ్రెడ్డి పోలిపల్లినాయుడు, S/o. లదవేసులు, 4) శ్రీ గండ్రెడ్డి నాగేశ్వరరావు, S/o. జి. పోలిపల్లినాయుడు, 5) శ్రీ గండ్రెడ్డి రామకృష్ణారావు, S/o. జి. పోలిపల్లినాయుడు వారిని కోరడమైనది.

కానీ ఋణగ్రహీతలు / హామీదారులు ఋణమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు/హామీదార్లకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్ యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకోవల్సిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిపై తేది 29-01-2024 న స్వాధీనత తీసుకొని యున్నారు.

కావున సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు. మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా రూ. 19,24,410/- మొత్తానికి మరియు తేది 01-7-2022 నుండి దానిమీద దఖలా వడ్డీ మరియు ఖర్చులు ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, పెందుర్తి బ్రాంచి, విశాఖపట్నం వారి చార్జీకి లోబడి ఉంటాయి. సెక్షన్ 13(2) క్రింద నోటీసు ఇచ్చిన అనంతరం ఋణగ్రహీత రూ. 6,10,000/-లు చెల్లించడమైనది. ఋణగ్రహీత అభ్యర్థనమేరకు మునపటి స్వాధీన నోటీసును విత్‌డ్రా చేయడమైనది.

స్థిరాస్తి వివరములు :

ఆస్తి నెం. 1 : జి.వి.యం.సి., విశాఖపట్నం, సర్వే నెం. 141/29, డాక్యుమెంట్ నెం. 1745/2000 పరిధిలోని విశాఖపట్నం, పెందుర్తి మండలం, గుర్రంపాలెం, రామాలయం దగ్గర, అక్కిరెడ్డిపాలెం గ్రామంలోని డోర్ నెం. 3-55/1గాగల ఆర్.సి.సి. స్లాబ్ ఇల్లు.
హద్దులు : తూర్పు : 6 అడుగుల రోడ్డు, దక్షిణం : జి. దేముడు & నాగరాజు గారి ఇల్లు, ఉత్తరం : జి. అచ్చిబాబు గారి ఖాళీ స్థలం, పడమర : అక్కిరెడ్డి అప్పారావు గారి ఖాళీ స్థలం.
విస్తీర్ణం : మొత్తం 213.77 చ.గజములు

ఆస్తి నెం. 2 : జి.వి.యం.సి., విశాఖపట్నం పరిధిలో, సర్వే నెం. 244/2B & 244/1B, రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2571/2008 గాగల విశాఖపట్నం, పెందుర్తి మండలం, సిరిపల్లి గ్రామంలోని పట్టా నెం. 1092 & 881 గాగల ఖాళీ స్థలం.
హద్దులు : తూర్పు : కాలిగి అప్పలనాయుడు గారి ఇల్లు, ఉత్తరం : 15 అడుగుల రోడ్డు దక్షిణం : బి. శివసత్యం గారి మిగతా స్థలం, పడమర : ఆర్ & బి రోడ్డు
విస్తీర్ణం : 484 చ.గజములు

ఆస్తి నెం. 3 : జి.వి.యం.సి., విశాఖపట్నం పరిధిలో, సర్వే నెం. 244/2B & 244/1B, రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2806/2013 గాగల విశాఖపట్నం, పెందుర్తి మండలం, సిరిపల్లి గ్రామంలోని పట్టా నెం. 1092 & 881 గాగల ఖాళీ స్థలం.
హద్దులు : తూర్పు : కాలిగి అప్పలనాయుడుగారి ఇల్లు, ఉత్తరం : జి. శ్రీనివాసరావుగారి స్థలం దక్షిణం: బి. శివసత్యం గారి మిగతా స్థలం, పడమర: ఆర్&బి రోడ్డు & జి.వి.యం.సి. పైప్ లైన్
విస్తీర్ణం : 398.22 చ.గజములు

తేది : 02-02-2024, పెందుర్తి — అధీకృత అధికారి, పెందుర్తి బ్రాంచి

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **BASTALA SWAPNA** (Old Name), D/o. Bathsala Nageswara Rao, resident of 70-1D-11, Ramanayyapeta, Kakinada. Change my name from **BASTALA SWAPNA** (Old Name) to **BATHSALA SWAPNA** (New Name) hence forth I am being called as **BATHSALA SWAPNA** (New Name), D/o. Bathsala Nageswara Rao for all purposes.
AJV_183115

CHANGE OF NAME

★ I, **BUDDA LALITHA KUMARI** (Old Name), W/o. Budda Yerranna, resident of 2-185, Vadapalem, Calingapatnam, Srikakulam. Change my name from **BUDDA LALITHA KUMARI** (Old Name) to **BUDDA LALITHA** (New Name) hence forth I am being called as **BUDDA LALITHA** (New Name), W/o. Budda Yerranna for all purposes.
AJV_183116

TO - LET

» Vizag, RK Beach : E/F, Sea View, 2nd Floor Corner, Fully Furnished 3 BHK (1750 S.ft) Flat Rent. Call or WhatsApp : +16306420327 / +91 7382046990
AJB_2840

PLOTS FOR SALE

★ అనకాపల్లి, కశింకోట NH-5 రైల్వేస్టేషన్ దగ్గరలో ఫామ్ ల్యాండ్ 125 గజాల నుండి కలవు. అతి తక్కువ ధర అందరికీ అందుబాటులో కలవు. సంప్ర॥ 9347581932
AJV_183117

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact :
9963231176
9966165093

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కూర్మన్నపాలెం, ఫిబ్రవరి 2: జీవీఎంసీ 88వ వార్డు దువ్వాడ, మంగళపాలెంలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, కార్పొరేటర్ మొల్లి ముత్యాలు నాయుడు శంకుస్థాపన చేశారు. రూ.80 లక్షలతో బీటీ రోడ్డు నిర్మిస్తామన్నారు. వార్డు సెక్రటరీ ఉరుకూటి శ్రీనివాసరావు, గవర సత్తిబాబు, గంతకోరు శివకుమార్, గొలగాని సన్యాసిరావు, పల్లా సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనుల పరిశీలన

ఆటోనగర్, ఫిబ్రవరి 2: ఐలా కార్యాలయం నుంచి శ్రీనగర్‌కు రూ. 1.04 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను శుక్రవారం ఐలా కమిషనర్ కె.జయచంద్ర పర్యవేక్షించారు. నాణ్యతలో రాజీ లేకుండా పనులు పూర్తిచేయాలని గుత్తేదారుకు, సిబ్బందికి ఆయన సూచించారు. ఐలా సెక్రటరీ చీకటి. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొల్లి ఈశ్వరరావు, కండేరి. శేఖర్‌బాబు, ప్రకాశ్, అవినాష్, ఐలా సిబ్బంది నాయుడు, ప్రసాద్, రమాకాంత్, చిరంజీవి తదితరులున్నారు.

అంబేడ్కర్ కాలనీలో...

సింధియా: జీవీఎంసీ 62వ వార్డు అంబేడ్కర్ కాలనీ కొండప్రాంతంలో అభివృద్ధి పనులను కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలో రూ. 1.5 కోట్లకు పైగా పనులు చేపడుతున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దాడ ప్రసాద్, నూకరాజు, బాబ్జీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పెందుర్తి, ఫిబ్రవరి 2: నిర్వహణ పనుల నేపథ్యంలో శనివారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. గుర్రమ్మపాలెం, ఇందిరమ్మకాలనీ, జగనన్నకాలనీ, ముదాపాక, గోవిందపురం, బొడ్డునాయుడుపాలెం, వరలక్ష్మీనగర్, సరిపల్లి, రాయవరపువానిపాలెం, జంగాలిపాలెం, చిక్కాలిపేట, నీలకంఠపురం, అప్పన్నపాలెం ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

శ్రీవారికి పంచామృతాభిషేకం

పెందుర్తి, ఫిబ్రవరి 2: స్థానిక వెంకటాద్రిపై కొలువైన శ్రీనివాసుడికి శుక్రవారం పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం స్వామికి వజ్రాలంకరణ చేశారు.

'మహిళా సంక్షేమానికి కృషి'



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఆడారి ఆనంద్

గోపాలపట్నం, ఫిబ్రవరి 2: మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ మైదానంలో వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా 89, 90, 91, 92, 52, 56, 57 వార్డుకు చెందిన 25వేల మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.23.20 కోట్ల చెక్‌ను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైసీపీ నేతలు మళ్ల విజయప్రసాద్, ఎస్ఏ రహమాన్, జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, కొత్తపాలెం పీఏసీఎస్ చైర్మెన్ ఆళ్ల పైడిరాజు, 89వ వార్డు అధ్యక్షుడు అయితంశెట్టి గోపి పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

అగనంపూడి, ఫిబ్రవరి 2: గంజిపేట శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ దశమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వామిని ప్రత్యేక పుష్పాలు, నూతన వస్త్రాలతో అలంకరించి పూజలు చేశారు. కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన, సాయంత్రం తీర్థ మహోత్సవం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సినిమా గైడ్

- **అయలాన్ :** మెలోడి, కిన్నెర, శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్-3 (గాజువాక), తాతా (తగరపువలస)
- **కెప్టెన్ మిల్లర్ :** సంగం, వెంకటేశ్వర, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), కన్య-1 (గాజువాక), దుర్గ (మధురవాడ), సప్తగిరి (తగరపువలస), నటరాజ్ (పెందుర్తి)
- **నా సామిరంగ :** శ్రీకన్య, శ్రీలీలామహల్, మౌర్య కన్య-2 (గాజువాక)
- **హనుమాన్ :** శ్రీవెంకటేశ్వర, శ్రీరామ, శారద, గోకుల్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ, సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి), మోహిని కాంప్లెక్స్ లక్ష్మీకాంత్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), రాములమ్మ (తగరపువలస)
- **గుంటూరు కారం :** జగదాంబ, శరత్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), గణేష్ (తగరపువలస)
- **ఫైటర్ (హిందీ) :** రమాదేవి, కామేశ్వరి,

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 19, టమాటా 30, వంకాయలు (తెలుపు) 16, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 52, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 44, బీరకాయలు 52, ఆనపకాయలు 20, కాలీఫ్లవర్ 18, క్యాబేజి 16, క్యారెట్ 24, దొండకాయలు 30, బంగాళదుంపలు 19, అరటికాయ (పె)4, మునక్కాడలు (కిలో) 95, అల్లం (పాతది) 115, బరబాటి 24, ముల్లంగి 18, నిమ్మకాయలు (కిలో) 80, గోరుచిక్కుడు 36, దోసకాయలు 32, వెల్లుల్లి (పెద్దవి) 340, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 52, ఆగాకర 84, పొటల్స్ 62, కీరదోస 30, కాప్సికమ్ 52, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 52, చిలగడదుంపలు 30, కంద 54, దేముడు చిక్కుడు 30, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 120, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 20, మామిడి అల్లం 60, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	95
ఫారం ధర	--	115
విత్ స్కిన్	--	200
స్కిన్‌లెస్	--	210

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..

జగన్‌ను గద్దెదింపేందుకు ప్రజలు సిద్ధం

» పశ్చిమ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు)



సమావేశంలో మాట్లాడుతున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

పెందుర్తి, ఫిబ్రవరి 2: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని అధికారంలోంచి దించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. ఒక్కచాన్స్ అని అధికార పగ్గాలు చేపట్టిన జగన్‌ను నమ్మి మోసపోయిన జనం గద్దె దింపేందుకు ఎదురుచూస్తున్నారన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో పెందుర్తిలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 5న గొండుపాలెంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు రా కదలిరా సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా హాజరు కావాలని కోరారు. సభాధ్యక్షత వహించిన మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ టీడీపీ, జనసేననుంచి 20 వేలు మంది తరలివెళ్లాలన్నది లక్ష్యమన్నారు. జగన్ సిద్ధం సభకు అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగపరస్తూ ప్రజలను బలవంతంగా తరలించారని, కానీ చంద్రబాబు సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారన్నారు. టీడీపీ.జనసేన అధినేతల నిర్ణయాలకు కట్టుబడి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో పీలా శ్రీనివాసరావు, బుచ్చిరాజు, వేగి పరమేశ్వరరావు, రెడ్డి నారాయణరావు, దాట్ల మధు,గండి రవికుమార్, కోరిబిల్లి సుందరరావు, బయిలపూడి హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీతోనే మేలు

మల్కాపురం: తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర ప్రజలకు మేలుజరుగుతుందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు)పేర్కొన్నారు. గ్రేటర్ వి శాఖ 59వ వార్డు ములగాడ హౌసింగ్‌కాలనీలో శుక్రవారం సాయంత్రం బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా టీఎస్‌టీయుసీ అధ్యక్షుడు నక్కా లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగ ఆయన పాల్గొని మాట్లాడారు.వైసీపీ వైఫల్యాలను టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి తద్వారా టీడీపీకి ఓటు శాతం పెంచాలని అన్నారు. ప్రతిరోజు పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీకి సంబంధించి విరివిగా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూడి బాస్కర్‌రావు, మితిరెడ్డి శంకర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

'ఉక్కు పరిరక్షణకు సమష్టిగా ఉద్యమించాలి'



రిలే దీక్షల్లో పాల్గొన్న ఉక్కు కార్మికులు

కూర్మన్నపాలెం, ఫిబ్రవరి 2: ఉక్కు పరిరక్షణకు ప్రతి ఆంధ్రుడు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు దొమ్మేటి అప్పారావు అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెంలో శుక్రవారం విశాఖ ఉ క్కు పరిరక్షణ పోరాట కమిటీ పర్యవేక్షణలో చేపట్టిన 1086వ రోజు రిలే నిరాహార దీక్షల శి బిరంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలో ఉంచేలా ప్రపంచంలోని తెలుగువాళ్లంతా కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. విశాఖ ఉక్కుకోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగాలు చేసిన అమర వీరులకు జోహార్లు అన్నారు. పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు విఘాతం కలిగించే ప్రభుత్వ రంగ సంస్థల విక్రయాలను ఉద్యమాలతో అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 5 వేల కోట్లు పెట్టుబడి పెడితే తిరిగి ట్యాక్సుల రూపంలో రూ. 50 వేల కోట్లు చెల్లించిన ఘనత విశాఖ స్టీలుప్లాంటుదన్నారు. ఈ కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు కేఎస్ఎన్ రావు, నీరుకొండ రామచంద్రరావు, నమ్మి సింహాద్రి, పెద్దాడ సోమునాయుడు, గంగవరం గోపి, వేములపాటి ప్రసాద్, జి.ఆనంద్, మస్తానప్ప తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌టీఎస్ నిర్వాసితులకు టీడీఆర్‌ల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

వేపగుంట ఫిబ్రవరి 2: గోశాల జంక్షన్ నుంచి అడవివరం బీఆర్‌టీఎస్ కారిడార్ నిర్మాణంలో బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. నిర్వాసితులకు టీడీఆర్‌ల పంపిణీతోపాటు, పనులను శుక్రవారం షిప్‌యార్డ్ కాలనీలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభించారు. రహదారి విస్తరణతో భవిష్యత్తులో సింహాచలం అభివృద్ధి సాధిస్తుందన్నారు. 205 మంది లబ్ధిదారులకు టీడీఆర్‌లు సిద్ధంచేశామని, అభ్యంతరాలుంటే జీవీఎంసీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. బాధితుల్లో కొందరికి జగనన్న ఇళ్లు కేటాయిస్తామన్నారు. దేవస్థానం పరిధిలోని 200మంది ఇళ్ల మరమ్మతులకు అనుమతించామన్నారు. జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ, లబ్ధిదారులకు ఇబ్బందులను ఉంటే మళ్లీ అధికారులకు తెలియజేస్తే పరిష్కరిస్తామన్నారు. సచివాలయాలవారీగా టీడీఆర్‌లు పంపిణీ చేస్తామన్నారు. కొంతమంది తమకు ధర నిర్ణయంలో అన్యాయం జరిగిందంటూ టీడీఆర్‌లు తీసుకుకోకుండా వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో సింహాచలం ఈఓ శ్రీనివాసమూర్తి, వార్డు కార్పొరేటర్ పినరసింహం, అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా మరిడిమాంబ అమ్మవారి పరస



పురుషోత్తపురంలో మరిడిమాంబ, గాజువాక పరస మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

వేపగుంట, ఫిబ్రవరి 2: పురుషోత్తపురంలోని మరిడిమాంబ అమ్మవారి పరస మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. జనసేన నేతలు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని మాజీ ఎంపీపీ కంచిపాటి విశ్వనాథనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఘనంగా గాజువాక పరస

గాజువాక: గాజువాకలో పరస ఉత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు వేలాది మంది ఈ జాతరలో పాల్గొన్నారు. శ్రీ సీతారామ ఉమా రామలింగేశ్వర స్వామిని భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. పెద్ద ఎత్తున ప్రజలు రావటంతో పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించారు. ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.

6న భూలోక మాత పరస

పెందురి రూరల్: గ్రేటర్ 95వ వార్డు పరిధి లక్ష్మీపురం, గవపాలెం, సాయినగర్, అగ్రహారం గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత భూలోకమాత పరస ఈనెల6న నిర్వహించనున్నారు. భక్తుల దర్శనార్థం అమ్మవారి ఆలయం ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. జాతరలో దుకాణాల ఏర్పాటుకు వీలు కల్పిస్తున్నారు. సాయంత్రం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా వేదికలను సిద్ధం చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

ఆరోగ్య ప్రదాయిని హోమీబాబా కేన్సర్ ఆస్పత్రి

» అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి



ఆస్పత్రిలో వివిధ విభాగాలు పరిశీలిస్తున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

అగనంపూడి, ఫిబ్రవరి 2: హోమీ బాబా కేన్సర్ ఆస్పత్రి, పరిశోధనా కేంద్రం ఆరోగ్య ప్రదాయినిగా నిలుస్తున్నాయని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి పేర్కొన్నారు. ఆస్పత్రి, పరిశోధన కేంద్రంలో బ్రాసీ థెరిపీ సూట్ బ్లాక్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి కేన్సర్ సంబంధిత వ్యాధులకైనా ఇక్కడ చికిత్స అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయన ఆస్పత్రిలో వివిధ విభాగాలను సందర్శించారు. వైద్య విధానం, చికిత్సలపై ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ఉమేశ్ మహంతిశెట్టిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు రోగులు పట్ల ప్రేమాభిమాలతో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట అనకాపల్లి డీఎంహెచ్‌వో డాక్టర్ హేమంత్, ముఖ్య ప్రణాళికాధికారి జి.రామారావు, తదితరులున్నారు.

గీతం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరంలో పాల్గొన్న పల్లా శ్రీనివాసరావు, నల్లూరు సూర్యనారాయణ

కూర్మన్నపాలెం, ఫిబ్రవరి 2: జీవీఎంసీ 86వ వార్డు రాజీవ్ నగర్ దరి రాసాలమ్మ కాలనీలో శుక్రవారం గీతం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ శిబిరాన్ని టీడీపీ నగర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, వార్డు టీడీపీ ఇన్‌చార్జి నల్లూరు సూ ర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ, రూ.3 లక్షల వరకూ ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యసేవలందించిన ఘనత గీతం అధినేత శ్రీభరత్‌దన్నారు. గీతం ఆధ్వర్యంలో విశాఖ నగరంలో పలు ఉచిత కంటి, దంత వైద్య శిబిరాలు ఏర్పాటుచేస్తున్నట్టు పేర్కొన్నారు. శిబిరంలో సుమారు 500 మంది రోగులు సద్వినియోగం చేసుకున్నారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, స్థానిక నాయకులు వేగుంట శ్రీనివాస్, మాడిశ కనకరాజు, మానాపురం గణపతి, బుజ్జమ్మ, రుక్మిణి, జగదీష్, అప్పారావు, రమేష్, లోకేష్, రమణ, శ్రీను, మల్లికార్జున్, ఎర్రయ్య, కృష్ణ ప్రసాద్, గోవింద్, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం



ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గం

అగనంపూడి, ఫిబ్రవరి 2: స్థానిక వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికను శుక్రవారం ఏకగ్రీవంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎంఎస్ఎస్. గురునాథం, స్వామి, కోశాధికారిగా వీర్రాజ్ ఎంపికయ్యారు. సభ్యులుగా మయూరి బుజ్జి, గున్నేశ్వరరావు, పెద్దిరాజు, శంకర్, వరహాలశెట్టి, నానాజీ, సత్తిబాబు, రాజులను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం ప్రతినిధులతో జిల్లా గవర్నర్ వై. నరసింగరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రోడ్డు ప్రమాదానికి గురైన నిరుపేద కుటుంబానికి రూ 15 వేలు నగదు, నిత్యావరస సరకులను అందజేశారు. ఈకార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు మహాలక్ష్మి, లలిత, శ్రీనాథ శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన జోనల్ కమిషనర్లు



గాజువాక, జోన్8 జెడ్సీలు ప్రసాదరావు, హైమావతి

గాజువాక, ఫిబ్రవరి 2: గాజువాక జోనల్ కమిషనర్‌గా పీవీవీడి ప్రసాదరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన పి.సింహాచలం పార్వతీపురం కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. విజయనగరం మునిసిపాలిటీలో అదనపు కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రసాదరావు బదిలీపై ఇక్కడకు వచ్చారు.

వేపగుంట: జోన్ 8 జెడ్సీగా కె.హైమావతి శుక్రవారం వేపగుంట జోనల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి నుంచి బదిలీ అయిన మల్లయ్యనాయుడు ఆమెకు బాధ్యతలను అప్పగించారు. హైమావతి నెల్లూరు మున్సిపల్ కార్యదర్శిగా పనిచేసి ఎన్నికల నేపథ్యంలో ఇక్కడకు బదిలీపై వచ్చారు. అధికారులు, సిబ్బంది సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

గాజువాక వైసీపీ అభ్యర్థి చందూనే

గెలిపించాల్సిన బాధ్యత తాజా, మాజీ ఎమ్మెల్యేలదే

స్పష్టం చేసిన వైవీ సుబ్బారెడ్డి

గాజువాక, ఫిబ్రవరి 2: గాజువాక నియోజకవర్గ వైసీపీ టికెట్‌పై గత కొంతకాలంగా నెలకొన్న గందరగోళానికి ఎట్టకేలకు తెరపడింది. నియోజకవర్గ ఇన్‌చార్జి ఉరు కూటి రామచంద్రరావు (చందు) ఇక్కడి నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీచేస్తారని శుక్రవారం గాజువాకలో జరిగిన ఆసరా సభలో ఉత్తరాంధ్ర వైసీపీ ఇన్‌చార్జి వైవీ సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. అంతే కాకుండా అతనిని గెలిపించే బాధ్యత ఎమ్మెల్యే నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గురుమూర్తిరెడ్డి, వెంకట్రామయ్యలదేనని పేర్కొన్నారు. దీంతో అక్కడ ఉన్న ఆశావహులు అవాక్కయ్యారు. చివరి నిమిషంలోనైనా తనకు టికెట్ వస్తుందని ఆశతో ఉన్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య తీవ్ర నిరాశకు గురయ్యారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న దేవన్‌రెడ్డిని తొలిగించి 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి రామచంద్రరావును నియమించినప్పటినుంచి ఎమ్మెల్యే నాగిరెడ్డి అనుచరులతో అసమ్మతి రాగం వినిపించారు. ఈ నేపథ్యంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల తన ఇద్దరు కుమారులతోపాటు తాడేపల్లి వెళ్లి జగన్ ముందు గోడు వెల్లబోసుకున్నారు. సామాజిక సమీకరణల నేపథ్యంలో టికెట్ ఇచ్చే అవకాశంలేదని జగన్ తేల్చి చెప్పారు. అయినా ఎమ్మెల్యే అనుచరులు అసంతృప్తితోనే ఉన్నారు. గాజువాకలో ఇటీవల జరిగిన పలు శంకుస్థాపన కార్యక్రమాల్లో భాగంగా జరిగిన సభల్లో ఎమ్మెల్యే అనుచరులు టికెట్టు నాగిరెడ్డికే ఇవ్వాలని, లేకుంటే నగర మేయర్‌కు ఇవ్వాలని డిమాం డ్ చేయడంతో అయోమయ పరిస్థితి నెలకొంది. అయితే వైవీ సుబ్బారెడ్డి టికెట్టు విషయమై తేల్చి చెప్పడంతో ఎమ్మెల్యే తిప్పల సమాలోచనలో పడగా, అనుచర వర్గం మాత్రం పార్టీ మారాలంటూ ఆయనపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తెస్తున్నారు.

16న స్టీల్‌ప్లాంట్‌లో కార్మిక సమ్మె



సమ్మె నోటీస్ ఇస్తున్న కార్మిక నేతలు

ఉక్కుటౌన్‌షిప్, ఫిబ్రవరి 2: విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఈ నెల 16న కార్మికులు చేపట్టనున్న సమ్మెపై స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (పర్సనల్) సురేశ్ చంద్రపాండేకు అఖిలపక్ష కార్మిక సంఘ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నిరసన చేపడుతున్నట్టు తెలిపారు. ఉక్కు కార్మికులకు నూతన వేతనాలు అమలు చేయాలని, స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే ఉంచాలని, సెయిల్‌లో కలపాలని తదితర డిమాండ్లతో సమ్మె చేస్తున్నట్టు నోటీసులో పేర్కొన్నారు. కార్మిక నాయకులు డి.ఆదినారాయణ, జె.అయోధ్యరాం, కె. ఎస్. ఎన్ .రావు, యు.రామస్వామి, నీరుకొండ రామచంద్రరావు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల వినూత్న నిరసన



సింహాచలం డిపో వద్ద మోకాళ్లపై నిరసన తెలుపుతున్న కార్మికులు

వేపగుంట, ఫిబ్రవరి 2: పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ జోనల్ కమిటీ పిలుపు మేరకు సింహాచలం డిపో ఎన్ఎంయూ కార్మికులు శుక్రవారం గేటు మీటింగ్ ధర్నా చేశారు. ప్ల కార్డులు పట్టుకొని మోకాళ్లపై నిలిచి వినూత్నంగా నిరసన తెలిపారు. గత 13 రోజులుగా నిరసన తెలుపుతున్నా డీపీటీవో పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఎండీ ఆదేశానుసారం అప్పీళ్లు పరిష్కరించి, ఉద్యోగాలు ఇవ్వాలని, ఖాళీలు భర్తీ చేయాలని, సీనియారిటీ ప్రకారం చార్జులు వేయాలని, చిన్న చిన్న తప్పిదాలను చూపి డిపోలు మార్చటం తగదన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్ష కార్యదర్శులు డీఏ నాయుడు, జె.ఎస్.ఎన్.రాజు, టి.ఎన్.రావు, బి.ఎస్.రాజు, జి.ఎ.రావు, కార్మికులు పాల్గొన్నారు.

శారదాపీఠం వార్షికోత్సవానికి గవర్నర్‌కు ఆహ్వానం



గవర్నర్ అబ్దుల్‌నజీర్‌కు ఆహ్వాన పత్రిక ఇస్తున్న స్వాత్మానందేంద్ర

పెందుర్తి, ఫిబ్రవరి 2: ఈనెల 15 నుంచి 19 వరకు జరగనున్న శారదా పీఠం వార్షికోత్సవాలకు హాజరుకావాలంటూ గవర్నర్ అబ్దుల్‌నజీర్‌కు ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర సరస్వతి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడలో గవర్నర్‌ను కలిసి ఆహ్వానించారు.

'తిరుమల నగర్‌లో స్వచ్ఛ భారత్ సేవలు భేష్'

కూర్మన్నపాలెం, ఫిబ్రవరి 2: తిరుమలనగర్‌లో శుక్రవారం వైజాగ్ ప్రజాముఖి అర్బన్ లివింగ్ ల్యాబ్ సభ్యులు పర్యటించారు. కాలనీలో ప్లాస్టిక్ నివారణ, ఇంకుడు గుంతలు, శ్రమదానాలు, తడి-పొడి చెత్త, సేంద్రియ ఎరువుల తయారీ, మొక్కలు పెంపకం తదితర కార్యక్రమాలపై ఆరా తీశారు. అసోసియేషన్ సేవలను కొనియాడారు. రానున్న రోజుల్లో నగరం మొత్తం అర్బర్ లివింగ్ ల్యాబ్ ప్రజాముఖి ద్వారా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నేషనల్ ఆఫ్ ఇనిస్టిట్యూట్ అర్బన్ అఫైర్స్ సభ్యులు దీపికా సిన్హా తెలిపారు. ఈ కార్యక్రమంలోలివింగ్ ల్యాబ్ ఆర్గనైజర్ ఇమాన్యుయేల్, శిరీస్ పండిట్, అనుశ్రీ, కాలనీ వాసులు నాగభూషణం, విశ్వేశ్వరరావు, పరమానందం, పరమేశ్వరరావు, సన్యాసిరావు, వసంత రెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

'కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తే సహించం'

ఉక్కుటౌన్‌షిప్, ఫిబ్రవరి 2: ఉక్కు కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని సీఐటీయూ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి హెచ్చరించారు. ప్లాంట్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందన్నారు. కార్మికుల హక్కులను హరిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉక్కు ఆస్పత్రి వద్ద ధర్నా చేయనున్నామన్నారు. అధ్యక్షుడు వైటీ.దాసు మాట్లాడుతూ సంస్థ నిర్వీర్యమే లక్ష్యంగా యాజమాన్యం బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.శ్రీనివాసరాజు, బి.అప్పారావు, నీలకంఠం, గంగాధర్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఫిర్యాదు

ఉక్కుటౌన్‌షిప్, ఫిబ్రవరి 2: ఓ ఉద్యోగి తనను కులం పేరుతో దుర్భాషలాడారని పేర్కొంటూ ఎల్అండ్‌డీసీ విభాగాధిపతి ఎన్.భాను ఉక్కు ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సహకారంతో స్టీల్‌ప్లాంట్ సీవి వి.శ్రీనివాసరావుకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనంత పుర్వార్ ఫోన్ చేసి తక్కువ మార్కులు వేయటంతో గ్రేడ్ తగ్గిందని, రిజర్వేషన్ ద్వారా వచ్చిన మీరు విభాగాధిపతి అయ్యావంటూ దుర్భాషలాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై ఉక్కు సీఎండీ, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామన్నారు.

ఏరియా ఆస్పత్రి వైద్యురాలికి సన్మానం

అగనంపూడి, ఫిబ్రవరి 2: స్థానిక ఏరియా ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలందించి గణతంత్ర వేడుకల్లో కలెక్టర్‌నుంచి ప్రశంసా పత్రం అందుకున్న సూపరింటెండెంట్ డాక్టర్ భారతిని శుక్రవారం బొర్రమాంబ పారాయణ సేవా సమితి ప్రతినిధులు కలిసి సన్మానించారు. ఈసందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో పారాయణ సమితి ఆర్గనైజర్ చిత్రా రామారావు, ప్రతినిధులు జానకి, శోభారాణి, లలితకుమారి, పద్మ, బలిరెడ్డి పద్మ, చంద్రకళ, శిరీష, సత్యవతి, బొర్రమ్మ, కావమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాసరావు

పెందుర్తి, ఫిబ్రవరి 2: పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శరగడం శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాసరావు ఇదే కళాశాలలో 34 సంవత్సరాలుగా ఒకేషనల్ సివిల్ ఇంజనీరింగ్ జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. పదోన్నతి లభించడంతో కళాశాల సిబ్బంది, లెక్చరర్లు అభినందనలు తెలిపారు.

సింధియా ప్రాంతంలో నిలిచిపోయిన ట్రాఫిక్



సింధియా ప్రాంతంలో ట్రాఫిక్‌ను నిలిపివేసిన పోలీసులు

మల్కాపురం, ఫిబ్రవరి 2: కేంద్ర రక్షణ శాఖా మంత్రి శుక్రవారం తూర్పు నౌకాదళానికి చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి ఆయన కాన్వాయ్ వస్తున్న సందర్భంలో సాయంత్రం ఆరు గంటల సమయంలో సింధియా ప్రాంతంలో మల్కాపురం పోలీసులు ట్రాఫిక్‌ను నిలుపుదలచేశారు. దీంతో వాహనచోదకులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. సుమారు గంటసేపు ట్రాఫిక్‌ను నిలిపివేయడంతో కొంత మంది వెనుతిరిగివెళ్లిపోయారు. ప్రముఖులు నగర పర్యటనకు వచ్చిన ప్రతిసారీ ఇదే సమస్య ఎదురవుతోందని, వారి రాకపోకలకు మరో మార్గాన్ని ప్రతిపాదించి, సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

పెందుర్తి తహసీల్దార్‌గా వెంకటరావు బాధ్యతలు



పెందుర్తి, ఫిబ్రవరి 2: పెందుర్తి తహసీల్దార్‌గా వెంకటరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆయన పెందుర్తి వచ్చారు. ఇక్కడి తహసీల్దార్ శ్యామ్ ప్రసాద్ విజయనగరం బదిలీ అయ్యారు.

14వ వార్డులో 'జనంలోకి జనసేన'



సీతమ్మధారలో ప్రచారం చేపడుతున్న జనసేన ఇన్‌చార్జి ఉషాకిరణ్, నాయకులు

సీతమ్మధార, ఫిబ్రవరి 2: సీతమ్మధారలో జనంలోకి జనసేన కార్యక్రమాన్ని ఆ పార్టీ 14వ వార్డు అధ్యక్షుడు ఇ.కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో అమలుచేయనున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రస్తుతం రాష్ట్రంలో తుగ్లక్ పాలన సాగుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలు లేక యువత పక్క రాష్ట్రాలకు వెళ్తున్నారన్నారు. ఈపరిస్థితి మారాలంటే ఎన్నికల్లో జనసేన,టీడీపీ కూటమిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నాయకులు సంకు వెంకటేశ్వరరావు, గోపి కళ్యాణం, భాస్కర్, సనపల శివసాగర్, నాగమణి, ఎల్లాజీ, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లలో డీఆర్‌ఎం తనిఖీలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 2: వాల్తేరు డివిజన్ పరిధిలోని శివలింగపురం స్టేషన్ యార్డులో డీఆర్‌ఎం సౌరబ్ ప్రసాద్ శుక్రవారం భద్రతా తనిఖీలు చేపట్టి ఆడిట్ నిర్వహించారు. దీనిలో భాగంగా యార్డు లేఅవుట్, ట్రాక్‌లు, రిలే గది, ఇతర భద్రతా అంశాలను పరిశీలించారు. అలాగే,ఓవర్ హెడ్ ఎక్విప్‌మెంట్ (ఓహెచ్‌ఈ), పాయింట్లు, లెవెల్ క్రాసింగ్‌లు, ట్రాక్ సర్క్యూట్‌లకు సంబంధించి భద్రతా అంశాల నిర్వహణపై తనిఖీలు చేశారు. స్టేషన్ సిబ్బందితో పలు అంశాలపై సమీక్షించారు. అనం తరం లక్కవరపు స్టేషన్, బైడా స్టేషన్లలో పర్యటించి ప్లాట్‌ఫామ్‌లు, వెయిటింగ్ హాల్స్ నిర్వహణతో పాటు ప్రయాణికుల సదుపాయాలపై ఆరా తీశారు.అధికారులున్నారు.

సీతమ్మధార తహసీల్దార్‌గా శ్రీరామమూర్తి



బాధ్యతలు స్వీకరించిన శ్రీరామమూర్తి

సీతమ్మధార, ఫిబ్రవరి 2: సీతమ్మధారలోని అర్బన్ రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌గా జి.శ్రీరామమూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన ఆనంద్ కుమార్ స్థా నంలో మన్యం పార్వతీపురం కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీరామమూర్తి ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 2 : నిర్వహణ పనులు చేపడుతున్నందున శనివారం ఉదయం 9-30 నుంచి మధ్యాహ్నం 2-30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ బి.సింహచలం నాయుడు తెలిపారు. కైలాసపురం, కస్తూరినగర్, మధుసూదన్‌నగర్, సత్యసాయినగర్, దుర్గా కైలాసనగర్, సింగాలమ్మ పురం ప్రాంతాల వినియోగదారులు సహకరించాలన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం

» సీపీఐ జిల్లా కార్యదర్శి పైడిరాజు

జ్ఞానాపురం, ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో మరోసారి ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. పైడిరాజు ఆరోపించారు. ఈమేరకు విశాఖ రైల్వేస్టేషన్ ప్రధాన ద్వారం వద్ద సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ముందుగా అల్లిపురంలోని పార్టీ కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు విధివిధానాలు రూపొందించి కార్యక్రమాలు ప్రారంభిస్తారని, ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తారని ఎదురు చూసిన ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. పోలవరం ప్రాజెక్టు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలు, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం తదితర సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించకపోవడంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అసమర్థతే కారణమని విమర్శించారు. రా ష్ట్రా నికి ఇంత అన్యాయం జరుగుతున్నా ప్రతిపక్షాలూ మిన్నకుండటం దారుణమన్నారు. ఈ నాయకులు ఎస్.కె. రెహమాన్, కసిరెడ్డి సత్యనారాయణ, పి.చంద్రశేఖర్, ఎం.డి. బేగం, ఎ. దేముడమ్మ తదితరులు పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి

» టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్



మాట్లాడుతున్న మహ్మద్ నజీర్

మహారాణిపేట, ఫిబ్రవరి 2: ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర ప్రజలపై కక్ష్య సాధింపు కోసమే మరోసారి సిద్ధం అంటూ ఎన్నికలకు వస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్ విమర్శించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారన్నారు. ఇప్పటికే రూ. 11 లక్షల కోట్లలు చేశారని, మరోసారి అధికారం ఇస్తే రూ. 25 లక్షల కోట్లు తెచ్చి అధోగతి పాలుచేస్తారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తారన్నారు. విశాఖలో రైల్వే జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 53 ఎకరాల స్థలం అందించలేకపోయిందన్నారు. ఈ విషయం రైల్వే శాఖ మం త్రి చెప్పారన్నారు. లక్షలాది రూపాయలతో హోర్డింగ్‌ల కోసం ఖర్చు పెడుతున్నారని, ఇవి ఎవ రికి ఉపయోగమని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ చిన రహమాన్ , జపురుల్లా , షేక్ రహ్మతుల్లా, మహ్మద్ గౌస్ , పొడుగు కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలపై ఉద్యమం



వినతి పత్రం అందిస్తున్న యూనియన్ నాయకులు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 2: విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్, స్ట్రగుల్ కమిటీ నాయకులు ఆర్‌కేఎస్వీ కుమార్, సత్యారావు కోరారు. అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలోని కార్మిక శాఖ కార్యాలయంలో జాయింట్ కమిషనర్ (జేసీఎల్), డిప్యూటీ కమిషనర్ (డీసీఎల్)లకు శుక్రవారం ఈ మేరకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, పీస్‌రేటు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని, పీస్ రేటు విధానాన్ని రద్దు చేస్తామని, దళారులు లేకుండా డైరెక్టు పేమెంట్ ఇస్తామన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీలు అ మలుకాలేదన్నారు. ఈ నేపథ్యంలో ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 8వ తేదీన అన్ని సర్కిల్ కార్యాలయాల వద్ద ధర్నాలు, 12న విజయవాడలో రిలే నిరాహార దీక్షలు చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు.

అర్థవంతమైన బోధనకు శిక్షణ తరగతులు దోహదం

కంచరపాలెం, ఫిబ్రవరి 2 : నగరం పరిధిలోని ఉన్నత పాఠశాలల్లోని గణితం, సైన్స్ ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు స్టిమ్యులేషన్ (అనుకరణ) శిక్షణ తరగతులు శుక్రవారం జీవీఎంసీ కేడీపీఎం పాఠశాలల్లో ప్రారంభమయ్యాయి. గణితం, ఫిజిక్స్, బయాలజీ సబ్జెక్టుల్లో ఈ శిక్షణను అందించనున్నారు. ఈ శిక్షణ ద్వారా ఆగ్‌మెంటెడ్ రియాలటీ (ఏఆర్), వర్చువల్ రియాలటీ (వీఆర్) వంటి అంశాలతో విద్యార్థులకు ప్రయోగ దృశ్యాలను వివరించడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం గణితం, శనివారం ఫిజికల్ సైన్స్, సోమవారం బయలాజీ సబ్జెక్టు టీచర్లకు శిక్షణను అందించనున్నారు. ఈసందర్భంగా ఎంఈవో రామారావు మాట్లాడుతూ, విద్యార్థులకు విజ్ఞానాన్ని మరింత చేరువచేయడానికి ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సుమతీబాయి, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ఏఎంవో డా.జి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

దుర్గాలమ్మ ఆలయానికి భక్తుల తాకిడి

పూర్ణామార్కెట్, ఫిబ్రవరి 2: గ్రేటర్ 35వ వార్డు దుర్గాలమ్మ అమ్మవారి దర్శనానికి భక్తులు శుక్రవారం అధిక సంఖ్యలో వచ్చారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భక్తులకు అన్నసమారాధనను బ్రహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ఆర్థిక సాయంతో చేపట్టారు. కార్పొరేటర్ విల్లూరిభాస్కరరావు, దుర్గాలమ్మ ట్రస్టుబోర్డు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను ముంచేసిన వైసీపీ ప్రభుత్వం

» బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్‌రాజు

కంచరపాలెం, ఫిబ్రవరి 2: ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఎన్నికల ముందు చెప్పి గత నాలుగున్నరేళ్లలో ఒక్క ఉద్యోగం భర్తీచేయని ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు విమర్శించారు. జీవీఎంసీ 55వ వార్డు రెడ్డికంచరపాలెంలో ఆయన శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ ఏటా జనవరిలో ఉద్యోగాలను భర్తీచేస్తామని, మద్య నిషేధం అమలు చేస్తామని ప్రగల్భాలు పలికారన్నారు. అధికారం చేపట్టాక ఉద్యోగాల భర్తీనే మరిచిపోయారని ఎద్దేవా చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు ఆచితూచి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. బీజేపీ ఉత్తర ఇన్‌చార్జి సురేష్‌బాబు, పార్వతి, రంగు ముద్ర రాంబాబు పాల్గొన్నారు.

జేసీపీగా పకీరప్ప బాధ్యతల స్వీకరణ

మహారాణిపేట, ఫిబ్రవరి 2: విశాఖ నగర జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీసుగా కే పకీరప్ప శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం కమిషనరేట్ కార్యాలయంలో కమిషనర్ ఏ రవిశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు 2011 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన పకీరప్ప ఎస్పీ (సీఐడీ) పనిచేస్తూ.. బదిలీపై ఇక్కడకు జేసీపీగా వచ్చారు.



సీపీ రవిశంకర్‌కు పుష్పగుచ్ఛమిస్తున్న పకీరప్ప

విద్యార్థులపై ఒత్తిడి లేకుండా చూడాలి

» బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి



మాట్లాడుతున్న కేసలి అప్పారావు

మహారాణిపేట, ఫిబ్రవరి 2: పిల్లలపై పరీక్షలపై ఒత్తిడిలేకుండా చూడాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్, కేసలి అప్పారావు, సభ్యుడు గుండు సీతారాం సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ వాత్సల్య పథకం కింద శుక్రవారం జైల్ రోడ్డు శ్రీచైతన్య పాఠశాల ప్రాంగణంలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు 'ఆందోళన వద్దు.. ప్రశాంతతో పరీక్షలు ముద్దు' పేరిట సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మార్కులు, ర్యాంక్‌ల కోసం ప్రణాళికా బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థుల్లో ఆందోళన, అభద్రతా భావంలేకుండా ముందస్తుగా నిపుణులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో చైతన్య సంస్థల ఏజీఎం ఎంవీ సురేష్ , ఎంఆర్‌ఎల్ రాధ, పైడపు నాయుడు, బీహెచ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ టీచర్లకు సర్వీస్ రూల్స్ విడుదల చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘువర్మ

సిరిపురం, ఫిబ్రవరి 2 : మునిసిపల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ విడుదల చేసి పదోన్నతు లు, బదిలీలుచేపట్టాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ డిమాండ్ చేశారు. శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీటీఎఫ్ విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్తగా మునిసిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షుడు కాటానా శ్రీనివాస్, పూర్వ కార్యదర్శి బి. వెంకటపతిరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమరాన త్రినాథ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవో నెంబరు 117 రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తమలాల రామకృష్ణారావు, ఏపీటీఎఫ్ అనకాపల్లి అధ్యక్షుడు కేఎల్ఎన్ ధర్మారావు, అల్లూరి జిల్లా అధ్యక్షుడు ఆర్.జగన్ మోహన్, సీహెచ్ దుర్గాప్రసాద్, ఎస్.పెద్దినాయుడు, కరుణాకర్ ఉన్నారు.

టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్ డైరీ ఆవిష్కరణ



అసోసియేషన్ డైరీ ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ విద్యుల్లత

డాబాగార్డెన్స్, ఫిబ్రవరి 2: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ-2024ను టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ ఆర్జే విద్యుల్లత మంగళగిరిలోని ఓహెల్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సిబ్బంది చక్కటి పనితీరు చూపాలన్నారు. రాష్ట్రంలో చాలా పురపాలకసంఘాల పరిధిలో రోడ్ల విస్తరణలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది చురుగ్గా పాల్గొంటున్నారన్నారు. సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్లానింగ్ ఉద్యోగులందరూ ప్రభుత్వానికి పూర్తి సహకరిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగప్రసాద్, వెంకట్రావు, నాయుడు, వైవీ రమణ, వసీమ్ బేగ్, కృష్ణ, కిషోర్‌కుమార్, హరిదాసు, వివిధ పురపాలక సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి ఎంపీ ఇప్పుడు ఏమంటారో..?

... 5వ పేజీ తరువాయి

చేశారు. అంటే ఇది ఈ వారంలోనే జరగాలి. కానీ గురువారం ఢిల్లీలో స్వయంగా రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ రైల్వే జోన్‌కు రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇవ్వడం లేదని ప్రకటించారు. జోన్‌పై ఏమైనా అడగాలంటే...ఏపీ రాష్ట్ర ప్రభుత్వాన్నే అడగాలని సూచించారు. అంటే ఇప్పటివరకూ భూముల అప్పగింత కార్యక్రమమే కొలిక్కిరాలేదని అర్థమవుతోంది. మరి అనకాపల్లి ఎంపీ ఈ వారంలో జోన్‌కు ఎవరితో, ఎక్కడ శంకుస్థాపన చేయిస్తారో చెప్పాల్సి ఉంది.

అనకాపల్లి, విశాఖల్లో ఎక్కడైనా పోటీకి ఓకే

» ఉత్తరాంధ్ర సమస్యల పరిష్కారమే నా అజెండా

» జనసేన నాయకుడు కొణతాల రామకృష్ణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఏ బాధ్యతలు అప్పగిస్తే వాటిని చేపట్టడానికి సిద్ధంగా ఉన్నానని, ఎటువంటి షరతులు లేకుండానే ఆ పార్టీలో చేరానని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ వెల్లడించారు. ఆయన దసపల్లా హోటల్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పోలవరం నిర్మాణం పూర్తయితే ఉత్తరాంధ్రాకు మేలు జరుగుతుందని, ఎనిమిది లక్షల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. దీనికి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఉపయోగపడుతుందన్నారు. స్టీల్‌ప్లాంటుని ఆంధ్రులు పోరాడి సాధించుకున్నా, ఇప్పుడు భారత దేశ సంపద అని ప్రజా ఉద్యమం ద్వారానే దానిని కాపాడుకోగలుగుతామన్నారు. అన్ని పార్టీలను ఒక తాటిపైకి తీసుకువచ్చి కేంద్రంతో పోరాడి సాధించుకోవలసి ఉందన్నారు. రైల్వే జోన్ ప్రకటించినా పనులు ప్రారంభించకపోవడం, ప్రత్యేక హోదా అమలు చేయకపోవడం వంటివి అధికార పార్టీ వైసీపీ వైఫల్యంగా అభిప్రాయపడ్డారు. మెట్రో రైలు ప్రాజెక్టుకు డీపీఆర్‌ను కూడా కేంద్రానికి సమర్పించలేకపోయారని కొణతాల అసంతృప్తి వ్యక్తంచేశారు. ఉత్తరాంధ్రాలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, రైల్వే జోన్, స్టీల్‌ప్లాంటు ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా చేయడం అనే లక్ష్యాల కోసం పనిచేస్తానని చెప్పగా పవన్‌కల్యాణ్ పార్టీ తరపున పోరాడదామని భరోసా ఇచ్చారన్నారు. పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం తనకు ఇష్టమని, ప్రస్తుతం అదే పనిలో ఉన్నానన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయరా?...అని పలువురు ప్రశ్నించగా, పార్టీ అధినేత ఆదేశిస్తే చేస్తానన్నారు. ఎక్కడి నుంచి బరిలో దిగుతారు? ఎంపీగా చేస్తారా? ఎమ్మెల్యేగా పోటీ చేస్తారా? అని ప్రశ్నిస్తే...విశాఖపట్నం, అనకాపల్లిల్లో ఎక్కడి నుంచైనా తనకు అభ్యంతరం లేదన్నారు. ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగిన తనకు విశాఖపట్నం సొంతూరు అని చెప్పుకోవలసి రావడం బాధగా ఉందన్నారు.

బాకీల 'బావ'

- కొత్త వ్యక్తిగా పరిచయం.. ఇంట్లో మనిషిగా స్నేహం
- 'బావ..' అంటూ బంధుత్వం
- మొదట అప్పు తీసుకుని వడ్డీ సహా చెల్లింపు.. తర్వాత రూ. లక్షల్లో టోకరా
- విజయవాడకు చెందిన ఓ బాధితుడు ఆత్మహత్య
- నిందితుడు విశాఖలోని మధురవాడ వాసి

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : స్నేహంపేరిట మచ్చికచేసుకుని మోసగిస్తున్న వ్యక్తి ఉదంతం ఇది.. వివరాలివి.. విశాఖపట్నంలోని మధురవాడకు చెందిన ఆదర్ల వెంకటరెడ్డి నిత్యం వివిధ నగరాలకు తిరుగుతుంటాడు. తన కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొంతమందితో పరిచయం పెంచుకుంటాడు. నెల రోజుల పాటు స్నేహంగా మాట్లాడిన తర్వాత అవతలి వ్యక్తులను 'బావ' అని సంబోధిస్తాడు. నెమ్మదిగా వారి ఇళ్లకు వెళ్లడం మొదలుపెడతాడు. ఆ తర్వాత కొన్నిరోజులకు ఆ ఇంట్లోనే భోజనం చేస్తాడు. కుటుంబ సభ్యులందరితో పరిచయం పెంచుకుంటాడు. ఆ తర్వాత తనకు సమస్య వచ్చిందని చెప్పి రూ.3 లక్షల నుంచి రూ. 4 లక్షలు అప్పుగా తీసుకుంటాడు. గడువు నాటికి తీసుకున్న మొత్తానికి మరో రూ.లక్షను కలిపి వారి చేతుల్లో పెడతాడు. ఈవిధంగా రెండు, మూడుసార్లు చేయడం ద్వారా అప్పు ఇచ్చిన వారిలో నమ్మకాన్ని కలిగిస్తాడు. ఇచ్చిన డబ్బు వెనక్కి రావడంతో పాటు అదనంగా ఎంతో కొంత వస్తుండడంతో వెంకటరెడ్డిని చాలామంది నమ్మారు. ఇలా ఒక వ్యక్తితో పరిచయం పెంచుకుని తక్కువ ధరకు విశాఖలో ఇనుము, ఇసుక ఇప్పిస్తానని చెప్పి రూ.2 కోట్ల వరకు వసూలు చేసి ఇప్పుడు జంప్ అయ్యాడు. ఇలా వెంకటరెడ్డి చేసిన మోసానికి ఓ వ్యక్తి కొన్నాళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. తన చావుకు ఆదర్ల వెంకటరెడ్డి కారణమంటూ లేఖ కూడా రాశాడు.

ప్రముఖులతో ఫొటోలు: వెంకటరెడ్డి తనను తాను బడావ్యక్తిగా చూపించుకునేందుకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను ఉపయోగిం చుకున్నాడు. ప్రముఖులు, రాజకీయ నేతలతో దిగిన ఫొటోలను అందరికీ చూపించే వాడు. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి భార్య పోలీసులను ఆశ్రయించిన తర్వాత వెంకటరెడ్డి వ్యవహారాలు బయట కొచ్చాయి.బాధితులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నట్టు తెలుస్తోంది.

నృత్య పోటీల్లో సత్తాచాటిన కేవీ విద్యార్థిని రిషిక



అవార్డు అందుకుంటున్న రిషిక

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 2: తాటిచెట్లపాలెం. కేంద్రీయ విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న వి ద్యార్థిని జి.రిషిక శాస్త్రీ య నృత్యంలో జాతీయస్థాయిలో సత్తా చాటింది. న్యూఢిల్లీలో విద్యా మంత్రిత్వ శాఖ, ఎన్‌సీఈఆర్‌టీ సం యుక్తంగా ఇటీవల నిర్వహించిన కళా ఉత్సవ్ పోటీల్లో నృత్య ప్రదర్శనకు ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం గెలుచుకుంది. ఆమెకు కేంద్రీయ విద్యాలయ సంగటన్ జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. విద్య, రక్షణ శాఖ మంత్రి రణరంజిత్ సింగ్ నుంచి బహుమతిని అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం కమల్‌జిత్, ఉపాధ్యాయులు రిషికను అభినందించారు.

'జై'స్వాల్

... 5వ పేజీ తరువాయి

వికెట్‌గా పెవెలియన్‌కు చేరాడు.

బెంబేలెత్తించిన జైస్వాల్

మందకొడిగా సాగుతున్న భారత్ బ్యాటింగ్ స్వరూపాన్ని యశస్వి జైస్వాల్ మార్చేశాడు. బౌండరీలు, సిక్సర్లతో క్రీడాభిమానులను ఉర్రూతలూగించాడు. 89 బంతుల్లో ఆరు బౌండరీలు, ఒక సిక్సర్‌తో అర్ధసెంచరీ చేసిన జైస్వాల్...రెండో అర్ధ సెంచరీని కేవలం 17 బంతుల్లో పూర్తిచేశాడు. జైస్వాల్...101 బంతుల్లో 11 బౌండరీలు, మూడు సిక్సర్లతో తన కెరీర్‌లో రెండో టెస్ట్ సెంచరీ సాధించాడు. తొలిరోజు 93 ఓవర్లలో ఆరు వికెట్లకు 333 పరుగులు చేయగా, అందులో 179 పరుగులు జైస్వాల్ చేసినవే కావడం విశేషం. ఇంకా మిగిలిన వారిలో శ్రేయాస్ అయ్యర్ (27), పటీదర్ (32), అక్షరపటేల్ (27), కేఎస్ భరత్ (17) చేశారు. ఆట ముగిసే సమయానికి జైస్వాల్ భారీ అజేయ భారీ సెంచరీతో (179 నాటౌట్) నాటౌట్‌గా ఉన్నాడు.

నిరాశపరిచిన లోకల్ బాయ్ భరత్

సొంత గడ్డపై టెస్ట్ మ్యాచ్ ఆడుతున్న లోకల్ బాయ్ శ్రీకర్ భరత్ స్థానిక క్రీడాభిమానులను నిరుత్సాహపరిచాడు. అక్షర పటేల్ అవుటైన అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన భరత్‌కు ప్రేక్షకులు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. బషీర్ బౌలింగ్‌లో డీప్ మిడ్ వికెట్ మీదుగా పవర్‌ఫుల్ షాట్‌తో బౌండరీ కొట్టి ఖాతా తెరిచిన భరత్‌కు ప్రేక్షకుల నుంచి విశేష ప్రోత్సాహం అందింది. తర్వాత ఓవర్‌లో రెహన్ బౌలింగ్‌లో మిడ్ వికెట్ మీదుగా మరో బౌండరీ, బ్యాక్ కవర్ మీదుగా సిక్సర్ బాదడంతో గ్యాలరీలు హోరెత్తాయి. అయితే ఆ ఆనందం ఎక్కువసేపు నిలవలేదు. ఎక్కువ సేపు క్రీజులో నిలబడలేకపోయాడు. వ్యక్తిగత స్కోరు 17 పరుగుల వద్ద బషీర్ బౌలింగ్‌లో పాయింట్‌లో రెహన్ క్యాచ్ పట్టడంతో ఆరో వికెట్‌గా వెనుతిరిగాడు.

తొలిరోజు ఆటకు ఊహించిన దానికన్నా ఎక్కువ సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారు. టీ20, వన్డే మ్యాచ్‌లకు మాదిరిగా గ్యాలరీలన్నీ పూర్తిగా నిండకపోయినా దేశంలో ఇతర నగరాల్లో జరిగిన మ్యాచ్‌లకు హాజరైన ప్రేక్షకులతో పోల్చితే ఇక్కడ ఆదరణ ఎక్కువగా లభించిందని చెప్పవచ్చు. రెండు వేల మంది విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పించడం, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఏసీఏ పరిధిలోని క్లబ్ క్రికెటర్లకు ఉచిత పాస్‌లు జారీ చేయడంతో స్టేడియంలోని కొన్ని గ్యాలరీలలో ప్రేక్షకుల హడావుడి కనిపించింది. అలాగే దక్షిణ వైపు గల ఎం, ఎం-1 స్టాండ్స్ ప్రేక్షకులతో దాదాపు నిండిపోయాయి. మిగిలిన స్టాండ్స్‌లో కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో ప్రేక్షకులు కనిపించారు. జైస్వాల్ సెంచరీ పూర్తిచేసిన తర్వాత కొందరు ఇంటిముఖం పట్టారు.

కోట్లు కొల్లగొడుతున్న సైబర్ నేరగాళ్లు

... 5వ పేజీ తరువాయి

పోగొట్టుకుంటే పోలీసులు కేవలం రూ.1.46 లక్షలు మాత్రమే రికవరీ చేసి బాధితులకు అందించగలిగారు. 2022లో రూ.16.33 కోట్లు దోచుకుంటే అందులో కేవలం రూ.37.55 లక్షలు మాత్రమే రికవరీ చేసి బాధితులకు అందించగలిగారు. ఇక 2023లో రూ.31.79 కోట్లు తస్కరిస్తే అందులో కేవలం రూ.20.91 లక్షలు మాత్రమే రికవరీ చేయగలిగారు. సైబర్ క్రైమ్‌లో నిందితులను గుర్తించడం పోలీసులకు కష్టమైన పనే. దేశ, విదేశాల్లో ఎక్కడో ఉంటూ తప్పుడు ఐపీ అడ్రస్‌లు, బ్యాంకు ఖాతాలతో మోసాలకు పాల్పడడం వల్ల వారిని గుర్తించడం అంత సులభం కాదు. మోసపోయిన బాధితుడి బ్యాంకు ఖాతా నుంచి ఏ ఖాతాకు డబ్బులు బదిలీ అయ్యాయి...అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాయి...ఎక్కడ డ్రా చేశారు? లేదా ఎక్కడ ఆ డబ్బుతో పేమెంట్‌లు చేశారనేది తెలుసుకోవాలంటే కొన్ని రకాల ఇన్వెస్టిగేషన్ టూల్స్ అవసరం అవుతాయి. ఆ టూల్స్‌తోపాటు వాటిని సమర్థంగా ఉపయోగించేందుకు అవసరమైన పరికరాలతో కూడిన సైబర్ ల్యాబ్ కూడా ఉంటే సైబర్ నేరగాళ్లకు ముకుతాడు వేసేందుకు అవకాశం ఉంటుంది. 2016లో నగరానికి సైబర్ ల్యాబ్‌ను మంజూరుచేయడంతో కేసుల ఛేదన పోలీసులకు కొంత సులభతరమైంది. తర్వాత ఆయా టూల్స్‌ను అప్‌గ్రేడ్ చేయకపోవడం, కొత్త టూల్స్‌తోపాటు సాఫ్ట్‌వేర్ పరికరాలను కొనడానికి అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి అందకపోవడంతో ల్యాబ్‌ను పోలీసులు మూలనపడేయాల్సి వచ్చింది. కొత్తగా సీపీగా నియమితులైన వారంతా బాధ్యతలు చేపట్టినప్పుడు సైబర్ ల్యాబ్‌ను అప్‌గ్రేడ్ చేస్తామని, ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామంటూ ప్రకటిస్తున్నా, ఆచరణలో మాత్రం కనపడడం లేదు. ప్రస్తుత సీపీ రవిశంకర్‌అయ్యన్నార్ కూడా సైబర్‌ల్యాబ్‌ను అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని, దీనికోసం తాను అధిక ప్రాధాన్యం ఇస్తానని ప్రకటించారు. ఆయన బాధ్యతలు స్వీకరించి ఏడు నెలలు అవుతున్నా సైబర్‌ల్యాబ్ అప్‌గ్రేడ్ దిశగా అడుగు ముందుకు పడలేదు.

ఎంపీ సీటు... వైసీపీలో హీటు

... 5వ పేజీ తరువాయి

జరుగుతున్నది. ఎలమంచిలి మునిసిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారిని ఇన్‌చార్జిగా నియమించాలని గత నెలలో నిర్ణయించుకుని, ఆమెను తాడేపల్లికి పిలిపించుకొని చర్చలు జరిపారు. అయితే టీడీపీ అనకాపల్లి ఎంపీ టికెట్‌ను కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వనున్నట్టు ప్రచారం జరుగుతుండడంతో వైసీపీ పెద్దలు రమాకుమారి విషయంలో పునరాలోచనలో పడినట్టు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పేరు పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలావుండగా అనకాపల్లి ఎంపీ టికెట్‌ను మంత్రి అమర్‌కు సన్నిహితుడైన ఒక డాక్టర్‌తోపాటు వైసీపీలో కీలక పదవిలోఉన్న మరో నేత కూడా ఆశిస్తున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతున్నది. మరోవైపు సిట్టింగ్ ఎంపీ డాక్టర్ సత్యవతి..ఈసారి కూడా టికెట్ తనకు దక్కుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది.

అమర్‌కు ఎంపీ టికెట్ ఇవ్వొవద్దు: మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు అనకాపల్లి ఎంపీ టికెట్ ఇవ్వొద్దని జిల్లాకు చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు పార్టీ అధిష్ఠానానికి స్పష్టం చేసినట్టు సమాచారం. సామాజిక సమీకరణల నేపథ్యంలో కాపులకు టికెట్ ఇవ్వాలనుకుంటే వేరొకరికి అవకాశం ఇవ్వాలని, ఎట్టి పరిస్థితుల్లో అమర్‌కు ఇవ్వొద్దని చెప్పినట్టు తెలిసింది. అమర్‌కు సొంత అసెంబ్లీ నియోజకవర్గంలోనే తీవ్ర వ్యతిరేకత వుందని, అటువంటప్పుడు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎలా నెట్టుకొస్తారని ప్రశ్నిస్తున్నారు. పార్టీ అధిష్ఠానం ఒకవేళ అమర్‌ను ఎంపీగా బరిలోకి దించితే తాము సహకరించేది లేదని జిల్లాకు చెందిన ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు తేల్చి చెప్పినట్టు సమాచారం.

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్
పెందుర్తి బ్రాంచి, విశాఖపట్నం, ఫోన్ : 0891-2764421

APPENDEX IV [RULE 8(1)]
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 క్రింద ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ ... [illegible] ... 13(2) ... 20-07-2022 ... 19,24,410/- ... 30-06-2022 ... 1) శ్రీమతి గంట్లెడ్డి అల్లయ్యమ్మ, W/o. జి. పోలప్పల నాయుడు, 2) శ్రీ గంట్లెడ్డి శ్రీరామనాయుడు, S/o. జి. పోలప్పలనాయుడు, 3) శ్రీ గంట్లెడ్డి పోలప్పలనాయుడు, S/o. ... 4) శ్రీ గంట్లెడ్డి నాగేశ్వరరావు, S/o. ... 5) శ్రీ గంట్లెడ్డి రాముప్పలనాయుడు, S/o. జి. పోలప్పలనాయుడు ... [illegible] ... 29-01-2024 ... [illegible] ... 01-07-2022 ... 19,24,410/- ... [illegible]

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం. 1 : ... సర్వే నెం. 141/29, డాక్యుమెంట్ నెం. 1745/2000 ... [illegible] ... విస్తీర్ణం : మొత్తం 213.77 చదరపుగజములు

ఆస్తి నెం. 2 : ... సర్వే నెం. 244/2B & 244/1B ... 2571/2008 ... 1092 & 881 ... విస్తీర్ణం : 484 చదరపుగజములు

ఆస్తి నెం. 3 : ... సర్వే నెం. 244/2B & 244/1B ... 2806/2013 ... 1092 & 881 ... విస్తీర్ణం : 398.22 చదరపుగజములు

తేది : 02-02-2024, పెందుర్తి — అధీకృత అధికారి, పెందుర్తి బ్రాంచి

CLASSIFIEDS

CHANGE OF NAME
I, BASTALA SWAPNA (Old Name), D/o. Bathsala Nageswara Rao, resident of 70-10-11, Ramanayyapeta, Kakinada. Change my name from BASTALA SWAPNA (Old Name) to BATHSALA SWAPNA (New Name) hence forth I am being called as BATHSALA SWAPNA (New Name), D/o. Bathsala Nageswara Rao for all purposes.
AJV_183115

CHANGE OF NAME
I, BUDDA LALITHA KUMARI (Old Name), W/o. Budda Yerranna, resident of 2-185, Vadapalem, Calingapatnam, Srikakulam. Change my name from BUDDA LALITHA KUMARI (Old Name) to BUDDA LALITHA (New Name) hence forth I am being called as BUDDA LALITHA (New Name), W/o. Budda Yerranna for all purposes.
AJV_183116

TO - LET
Vizag, RK Beach : E/F, Sea View, 2nd Floor Corner, Fully Furnished 3 BHK (1750 S.ft) Flat Rent. Call or WhatsApp : +16306420327 / +91 7382046990
AJB_2840

PLOTS FOR SALE
అనకాపల్లి, కశింకోట NH-5 రైల్వేస్టేషన్ దగ్గరలో ఫామ్ ల్యాండ్ 125 గజాల నుండి కలవు. అతి తక్కువ ధర అందుబాటులో కలవు. సంప్ర: 9347581932
AJV_183117

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలలు ప్రచురించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించబడిన ఏ విషయాలకు ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించిన పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారుతో జరుపుబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. ఈ విషయాన్ని పాఠకులు ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

For Advertisement Contact :
9963231176
9966165093



విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో డెంటల్ విద్యార్థిని ప్రతిభ

తగరపువలస, ఫిబ్రవరి 2 : సంగివలస నీరుకొండ దంత వైద్య కళాశాల విద్యార్థిని టి. భువనేశ్వరికి రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో రజత పతకం లభించింది. గత నెలలో వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో పలు వైద్య కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. అందులో భువనేశ్వరి రజత పతకం గెలుపొందింది. ఈమేరకు శుక్రవారం అనిట్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు సిబ్బంది ఆమెను అభినందించారు.

సరస్వతీ పంచాయతన యాగ మహోత్సవాలు ప్రారంభం

ఎంవీపీ కాలనీ, ఫిబ్రవరి 2 : ఎంవీపీ కాలనీలోని టీటీడీ కల్యాణ మండపంలో శారదాంబా విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి సరస్వతీ సహిత పంచాయతన యాగ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటలకు విఘ్నేశ్వర పూజతో మొదలై పుణ్యాహవచనం, యాగ శాల ప్రవేశం, రుద్రాభిషేకం, మండపారాధన నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటలకు లక్ష్మీగణపతి హవనం, చండీ సప్తశతీ హవనం, సాయంత్రం 6 నుంచి స్వరార్చన, భగవాన్నమ సంకీర్తన జరిపారు. శనివారం వేంకటేశ్వరస్వామి కల్యాణం, ఆదివారం విద్యార్థులతో సరస్వతీ, మేధా దక్షిణామూర్తి కంకుమార్చన, కూచిపూడి నాట్య ప్రదర్శన నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

ఎంవీపీ కాలనీ, ఫిబ్రవరి 2 : నగరానికి వైద్యం కోసం వచ్చిన యువతి అదృశ్యమైనట్టు ఎంవీపీ పోలీసులకు ఫిర్యాదు అందింది. హెడ్ కానిస్టేబుల్ రమణ తెలిపిన వివరాలు ప్రకారం.. రణస్థలం మండలానికి చెందిన బి. ధరణి (22) శుక్రవారం ఉదయం ఆరున్నర సమయంలో ఇసుకతోట వద్ద ఉన్న సంజీవని ఆసుపత్రి నుంచి అదృశ్యమైంది.ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ సంజీవరావు తెలిపారు. తండ్రి పేర్కొన్న ఫిర్యాదు ఆధారంగా ఓ యువకుడ్ని అనుమానిస్తున్నామని ఆయన చెప్పారు.

నిత్యావసర సరకులు అందజేత

తగరపువలస, ఫిబ్రవరి 2 : చిట్టివలస సప్తగిరి థియేటర్ పక్కన నివసిస్తున్న ఎర్రిబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం నిత్యావసర సరకులు, కొంత నగదు అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, స్థానిక యువత పాల్గొన్నారు.

బీజేపీలో ముస్లింల చేరిక

పెదవాల్తేరు, ఫిబ్రవరి 2 : బీజేపీ విశాఖ పార్లమెంట్ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా తిరుకోటి భారతి, ప్రధాన కార్యదర్శిగా నూర్ భాషా షరీఫ్ నియమితులయ్యారు.ఈమేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర శుక్రవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో వారికి నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లింలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతాడ మోహన్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, సయ్యద్ హమీత్ పాల్గొన్నారు.

రైతులకు మేలు చేయని బడ్జెట్

పద్మనాభం (రూరల్), ఫిబ్రవరి 2 : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో రైతులకు ఎలాంటి మేలు లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు విమర్శించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు సంక్షేమ పథకాలు గ్రామాల్లో పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

సినిమా గైడ్

● **అయలాన్ :** మెలోడి, కిన్నెర, శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్-3 (గాజువాక), తాతా (తగరపువలస)
● **కెప్టెన్ మిల్లర్ :** సంగం, వెంకటేశ్వర, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), కన్య-1 (గాజువాక), దుర్గ (మధురవాడ), సప్తగిరి (తగరపువలస), నటరాజ్ (పెందుర్తి)
● **నా సామిరంగ :** శ్రీకన్య, శ్రీలీలామహల్, మౌర్య కన్య-2 (గాజువాక)
● **హనుమాన్ :** శ్రీవెంకటేశ్వర, శ్రీరామ, శారద, గోకుల్, లక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ, సౌజన్య (గోపాలపట్నం), నటరాజ్ (పెందుర్తి), మోహిని కాంప్లెక్స్, లక్ష్మీకాంత్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), రాములమ్మ (తగరపువలస)
● **గుంటూరు కారం :** జగదాంబ, శరత్, లక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), గణేష్ (తగరపువలస)
● **ఫైటర్ (హిందీ) :** రమాదేవి, కామేశ్వరి,

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 19,టమాటా 30, వంకాయలు (తెలుపు) 16, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 52, పచ్చిమిర్చి 36, కాకరకాయలు 44, బీరకాయలు 52, ఆనపకాయలు 20, కాలీఫ్లవర్ 18, క్యాబేజ్ 16, క్యారేట్ 24, దొండకాయలు 30, బంగాళా దుంపలు 19, అరటికాయ (పె)4, మునక్కాడలు (కిలో) 95, అల్లం (పాతది) 115, బరబటి 24, ముల్లంగి 18, నిమ్మకాయలు (కిలో) 80, గోరుచిక్కుడు 36, దోస కాయలు 32, వెల్లుల్లి (పెద్దవి) 340, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 52 , ఆగాకర 84, పొటల్స్ 62, కీరదోస 30, కాప్సికమ్ 52, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 52, చిలగడదుంపలు 30 , కంద 54, దేముడు చిక్కుడు 30, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 50, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 120, బూడిద గుమ్మడికాయ 26, కర్రపెండలం 20, మామిడి అల్లం 60, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 55.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	95
ఫారం ధర	--	115
విత్ స్కిన్	--	200
స్కిన్‌లెస్	--	210

మరికొన్ని సిటీ వార్తలు పేజీ I లో..

సేవా అవార్డుల్లో 52వ వార్డుకు ప్రథమ బహుమతి

సిరిపురం, ఫిబ్రవరి 2 : జీవీఎంసీ పరిధిలో ఎకో వైజాగ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన స్వచ్ఛతా సేవా పోటీల్లో 52వ వార్డు మొదటి స్థానంలో నిలిచింది. శుక్రవారం సిరిపురం వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్‌లో స్వచ్ఛ ఎకో వైజాగ్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ నగరాన్ని పర్యావరణ హితంగా తీర్చిదిద్దేందుకు వార్డుల మధ్య పోటీలు నిర్వహించామన్నారు. అందులో 52 వార్డు ప్రథమ స్థానంలో నిలిచి రూ. 20 లక్షల నగదు బహుమతి పొందిందన్నారు. అలాగే 91వ వార్డు ద్వితీయ (రూ.10 లక్షలు), 18వ వార్డు తృతీయ స్థానంలో (రూ.5 లక్షల) నిలిచినట్టు చెప్పారు. కమిషనర్ సాయికాంత్ వర్మ మాట్లాడుతూ నగరంలో 35 శాతం పచ్చదనం ఉందని, దాన్ని 50 శాతం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ డిప్యూటీ మేయర్ జియ్యానీ శ్రీధర్, ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న మేయర్ హరి వెంకట కుమారి, తదితరులు

స్టేడియం గ్యాలరీలో ప్రత్యేక హోదా ఫ్లెక్సీ

మధురవాడ, ఫిబ్రవరి 2 : పీఎంపాలెంలోని ఏసీఏ వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో కొందరు విద్యార్థులు ప్రత్యేక హోదా ఫ్లెక్సీని ప్రదర్శించారు. గ్యాలరీలో కూర్చున్న విద్యార్థులు జై భారత్ పార్టీ పేరుతో ప్రత్యేక హోదా.. ఆంధ్రుల హక్కు నినాదంతో ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఎన్నికల సమయంలో విద్యార్థులు ఇలాంటి ఫ్లెక్సీ ప్రదర్శించడం చర్చనీంశమైంది.



ప్రత్యేక హోదా ఫ్లెక్సీని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఓటర్ల జాబితాల్లో డబుల్ ఎంట్రీలు

ఆరిలోవ, ఫిబ్రవరి 2 : జీవీఎంసీ 13వ వార్డు బూత్ నెంబరు 6లోని ఓటరు జాబితాలో పలుచోట్ల డబుల్ ఎంట్రీలు నమోదయ్యాయి. అలాగే చనిపోయిన వారి పేర్లు కూడా జాబితాలో ఉన్నాయి. ఇప్పటివరకు వాటిని తొలగించలేదు. పైల జయశ్రీ అనే ఓటరు పేరు సీరియల్ నెంబరు 191, 197లోనూ నమోదు చేశారు. విద్యావతి బోయిన పేరు సీరియల్ నెంబరు 99, 94లోనూ ఉంది. షేక్ జరీనా, జోగా వెంకటరమణ పేర్లు కూడా డబుల్ ఎంట్రీ అయ్యాయి. కొయ్య కొండయ్య, పోలుబోతు తమ్మారావు, చెల్లబోయిన నాగేశ్వరరావు, పిన్నింటి రాజారావు చనిపోగా వారి పేర్లను జాబితా నుంచి తొలగించలేదు.

గీతంలో ముగిసిన ఆరోగ్య రక్షణ సదస్సు

సాగర్‌నగర్/ఎండాడ ఫిబ్రవరి 2 : గీతం యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఆరోగ్య రక్షణకు సంబంధించిన పరిశోధనలకు గల అవకాశాలు, సవాళ్ల అన్న అంశంపై రెండు రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా అమెరికాలోని వాషింగ్టన్ వర్సిటీ ఫార్మాస్యూటిక్స్ విభాగం డీన్ ప్రొఫెసర్ జయంత పాణ్యం మాట్లాడుతూ కేన్సర్ చికిత్సకు సాధారణ మందుల కంటే వ్యాధి నిరోధకశక్తిని ప్రేరేపించే వ్యాక్సీన్లు సమర్థంగా పని చేస్తాయని చెప్పారు. అనంతరం దేశ, విదేశాల నుంచి హాజరైన శాస్త్రవేత్తలు, పరిశోధకులు ఔషధ రంగంలో వస్తున్న మార్పులను చర్చించడంతో పాటు ప్రాణాంతక కేన్సర్ వంటి వ్యాధులపై జరుగుతున్న పరిశోధనలను వివరించారు.

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

పద్మనాభం, ఫిబ్రవరి 2 : ఆరోగ్యశ్రీ వల్ల పేదలకు వైద్య ఖర్చుల భారం తగ్గిందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చెప్పారు. పద్మనాభంలో శుక్రవారం ఆయన రేవిడీ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు ఉన్న ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, జెడ్పీ వైస్ ఛైర్మన్ గిరిబాబు, సర్పంచ్ పాప, ఎంపీడీఓ శైలజ, వైద్యాధికారి డాక్టర్ స్వప్న పాల్గొన్నారు.

లైఫ్‌గార్డులకు కమిషనర్ అభినందనలు

సాగర్‌నగర్, ఫిబ్రవరి 2 : నగరంలోని తీర ప్రాంతాల్లో సముద్ర స్నానాలకు దిగి ప్రమాదాలకు గురవుతున్న పర్యాటకులను రక్షిస్తున్న లైఫ్‌గార్డులను జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ అభినందించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీచ్‌లో పలుచోట్ల ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని, పర్యాటకులు వాటిని గమనించకుండా సముద్ర స్నానాలకు దిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని చెప్పారు.పర్యాటకులు లోతట్టు ప్రాంతాలకు వెళ్లరాదని సూచించారు.

వచ్చేది జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వమే

జనసేన భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి సందీప్



అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడుతున్న సందీప్, నూకరాజు

భీమునిపట్నం, ఫిబ్రవరి 2 : వచ్చే ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని జనసేన భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి పంచకర్ల సందీప్ అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి 3వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా అప్పికొండ వీధిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి కార్యకర్తను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే బోయవీధి, గొల్లవీధి, ఎగువపేట, తోటవీధి, చిన్నబజారులో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఈసారి ఎన్నికల్లో జనసేన, టీడీపీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, కొక్కిరి అప్పన్న, బీవీ కృష్ణయ్య, శ్రీకాంత్ రెడ్డి, అక్కరమాని దివాకర్, వాసుపల్లి అనిల్ కుమార్, గరికిన సత్యం, గొలగాని వెంకటరావు, బర్రి రాజు, పోలిపల్లి సంతోష్‌కుమార్, కొక్కిరి వీరా, దాసరి వెంకటేష్, కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

కమనీయం అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, ఫిబ్రవరి 2 : వరాహ లక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత నిత్య కల్యాణం శుక్రవారం కమనీయంగా సాగింది. వేకువజామున సుప్రభాతాది ప్రభాత సేవలు తరువాత ఉత్సవమూర్తి గోవింద రాజస్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. ప్రత్యక్షంగా పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో అర్చకులు సంకల్పించి పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో కల్యాణ క్రతువును సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.



నెలాఖరులోగా యూజీడీ పనులు పూర్తి

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆరిలోవ, ఫిబ్రవరి 2 : దీనద యాళపురం నుంచి పెదగదిలి జంక్షన్ వరకు జరుగుతున్న యూజీడీ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని జోన్ 2 అసిస్టెంట్ ఇంజనీరు అప్పాజీ తెలిపారు. నత్తనడకన యూజీడీ పనులు అన్న శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో శుక్రవారం వచ్చిన కథనానికి ఆయన స్పందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వీసు రోడ్డులో ఉన్న ఆలయాల వద్ద పనులు జరిగేటప్పుడు కొన్ని ఆటంకాలు తలెత్తుతున్నాయన్నారు. ఈనెలాఖరులోగా అన్ని పనులు పూర్తి చేస్తామని చెప్పారు.

సంప్రదాయబద్ధంగా స్వాతి నక్షత్ర హవనం

సింహాచలం, ఫిబ్రవరి 2 : వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో స్వాతి నక్షత్ర హవనాన్ని శుక్రవారం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాత ఆరాధనలు పూర్తిచేశారు. స్వామివారి ప్రతినిధిగా సుదర్శన పెరుమాళ్‌ను పల్లకిలో ఉంచి యాగశాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక మండల వేదికపై అధిష్ఠింపజేశారు. శాస్త్ర విధానంలో ఆలయ స్థానాచార్యులు డా. టిపి రాజగోపాల్ పర్యవేక్షణలో ప్రధానార్చకులు ఐవీ రమణాచార్యులు, గొడవర్తి శ్రీనివాసాచార్యులు సారథ్యంలో అర్చకులు ముందుగా మండపారాధన, బింబారాధన, కలశారాధనలు జరిపారు. అనంతరం నృసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ పూజలు చేసి, ముందుగా సిద్ధం చేసిన హోమగుండంలో అగ్నిప్రతిష్ఠాపన చేశారు. తొలుత పంచసూక్తాలతో, తర్వాత నృసింహ, సుదర్శన మూల మంత్రాలతో హవనాన్ని జరిపారు. భక్తులు స్పృశించిన తరువాత మహాపూర్ణాహుతి జరిపి ప్రధాన కలశాన్ని ప్రధానార్చకుడు రమణాచార్యులు శిరస్సున దాల్చి అంతరాలయంలో మూలవిరాట్ వద్ద ఉంచి పూజలు జరిపారు. ఈఓ శ్రీనివాసమూర్తి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 41 జంటలు పాల్గొన్నాయి.



పూర్ణకలశంతో ప్రదక్షిణ చేస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు

విద్యార్థులు పరీక్షలపై భయం వీడాలి

సింహాచలం, ఫిబ్రవరి 2 : పదో తరగతి విద్యార్థులు పరీక్షలు అంటే భయం వీడాలని డీఈఓ చంద్రకళ అన్నారు. సంకల్పం ప్రాజెక్టులో భాగంగా శుక్రవారం ఆమె అడివివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పది తరగతి విద్యార్థులతో మాట్లాడి, పరీక్షలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఇమంది పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ

వెంకోజీపాలెం, ఫిబ్రవరి 2 : జీవీఎంసీ 16వ వార్డులో వివిధ కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న ఇళ్ల పట్టాలను ఏపీఐఐసీ డైరెక్టర్ మొల్లి అప్పారావు లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ వార్డు అధ్యక్షుడు చొల్లంగి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి మొదటి సెమిస్టర్ తరగతులు

మద్దిలపాలెం, ఫిబ్రవరి 2 : డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యాయన కేంద్రం మొదట సంవత్సరం బీఏ, బీఎస్సీ డిగ్రీ తొలి సెమిస్టర్ సంవర్గ సలహా తరగతులు ప్రతి ఆదివారం నిర్వహించనున్నట్టు అధ్యాయన కేంద్రం రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. రాజు కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

'బీఆర్‌టీఎస్ నిర్వాసితులకు అన్యాయం'

సింహాచలం, ఫిబ్రవరి 2 : బీఆర్‌టీఎస్ నిర్వాసితులకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి, 98వ వార్డు కార్పొరేటర్ పీవీ నరసింహం మోసం చేస్తున్నారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ విమర్శించారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇద్దరి మాటల్లో నిజాయతీ లేదని, టీడీఆర్‌లు విషయంలో జీవీఎంసీ కమిషనర్‌తో కలిసి ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటున్నారని చెప్పారు.

ఎనిమిది మంది జూదరుల అరెస్టు

పద్మనాభం, ఫిబ్రవరి 2 : పేకాట ఆడుతున్న ఎనిమిది మంది జూదరులను శుక్రవారం అరెస్టు చేసినట్టు పద్మనాభం ఎస్ఐ జె. సురేష్ చెప్పారు. అనంతవరంలో ఉన్నత పాఠశాల వెనుక వైపు పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈమేరకు 8 మందిని అరెస్టు చేయడంతో పాటు రూ. 22,950 నగదు, 9 సెల్‌ఫోన్లు, కారు, మూడు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలి

సిరిపురం, ఫిబ్రవరి 2 : ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌ను చేజిక్కించుకొని వందల కోట్ల నిధులు దుర్వినియోగం చేసిన శరత్ చంద్రారెడ్డి, రోహిత్‌రెడ్డి, గోపీనాథ్‌రెడ్డిపై సీబీఐ, ఈడీలతో విచారణ జరిపించాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం హోటల్ మేఘలయాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయసాయి దొంగల ముఠా కబ్జాలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉందన్నారు. 2023లో రూ.100 కోట్ల ఏసీఏ నిధుల మాయమవ్వడం దీనికి నిదర్శమన్నారు. ప్రభుత్వం దీనిపై విచారణ జరిపాలన్నారు. ఆయనతో పాటు జనసేన చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పీవీఎస్ఎన్ రాజు, ఉత్తరాంధ్ర సమన్వయకర్తలు నాగలక్ష్మీ చౌదరి, కిరణ్‌ప్రసాద్, త్రివేణి, మంతసుధ, రూప పాల్గొన్నారు.

డీఎస్సీ పేరుతో వైసీపీ మరో దగా

భీమునిపట్నం, ఫిబ్రవరి 2 : వచ్చే ఎన్నికలు దృష్ట్యా వైసీపీ ప్రభుత్వం శంకుస్థాపనలు, ఉద్యోగాల ప్రక టనలతో ప్రజలను మరోసారి మోసం చేస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విమర్శించారు. శుక్రవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే, కేవలం 6100 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడం దారుణమన్నారు. ఐదేళ్లలో గుర్తుకు రాని డీఎస్సీ నోటిఫికేషన్ ఇప్పుడే గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు.

ఘనంగా ఆపస్ ఆవిర్భావ దినోత్సవం

పద్మనాభం, ఫిబ్రవరి 2 : తునివలసలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) 43వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అవనాపు అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆపస్ జిల్లా ఉపాధ్యక్షుడు అప్పలరాజు, కార్యవర్గ సభ్యుడు కరుణ్‌కుమార్, మండల నాయకులు మురళి, నారాయణరావు, సన్యాసినాయుడు, శ్రీనివాస్, ఈశ్వర్, పీటర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరాహార దీక్ష

మద్దిలపాలెం, ఫిబ్రవరి 2 : రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని 2014లో జరిగిన ఎన్నికల్లో మోదీ తిరుపతి సభలో హామీ ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక దండి అన్నారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఢిల్లీలో ప్రత్యేక హోదా కోసం నిరాహార దీక్ష చేయడంతో ఆమెకు మద్దతుగా మద్దిలపాలెం తెలుగుతల్లి విగ్రహం వద్ద పార్టీ నాయకులు శుక్రవారం దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ప్రియాంక దండి మాట్లాడుతూ రాష్ట్రానికి చెందిన ఎంపీలకు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే దమ్ము లేదన్నారు. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఐదేళ్లలో పార్లమెంటులో విశాఖ సమస్యల కోసం మాట్లాడింది లేదని, అలాంటి వారిని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకుంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింబాల విజయ్, నిశ్చల్, శ్రవణ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

4న బ్రాహ్మణ ఐక్య సదస్సు

సిరిపురం, ఫిబ్రవరి 2 : సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో ఈనెల 4న విప్రోత్సవం 2024 పేరిట బ్రాహ్మణ ఐక్య సదస్సు నిర్వహించనున్నట్టు ఆహ్వాన సంఘం కన్వీనర్ పీవీ నారాయణ, నాయకులు వీవీ వామనరావు, కావూరు చరణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం వారు హోటల్ మేఘలయాలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆహ్వాన సంఘం నాయకులు ఆకెళ్ల వెంకట రమణమూర్తి, నరసింహమూర్తి, నండూరి సుబ్రహ్మణ్యం, వేదుల హనుమంత్, రావు రామకృష్ణ, భాగవతుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రగ్బీ రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం

భీమునిపట్నం, ఫిబ్రవరి 2 : పట్టణంలోని ఫుట్‌బాల్ మైదానంలో రగ్బీ రాష్ట్రస్థాయి అండర్-14 ఛాంపియన్ షిప్ పోటీలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. పోటీలను ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రగ్బీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ 13 ఉమ్మడి జిల్లాల నుంచి మొత్తం 26 జట్లు పాల్గొన్నాయన్నారు. మూడు రోజుల పాటు పోటీలు జరుగుతాయని చెప్పారు.



శిక్షణలో మాట్లాడుతున్న డీఈఓ చంద్రకళ

బోధనలో వినూత్న పద్ధతులు : డీఈఓ

కొమ్మాది, ఫిబ్రవరి 2 : ఉపాధ్యాయులు బోధనలో వినూత్న పద్ధతులు పాటించడం వల్ల విద్యార్థుల్లో నేర్చుకోవాలన్న జిజ్ఞాస పెరుగుతుందని డీఈఓ చంద్రకళ అన్నారు. శుక్రవారం ఆమె చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్లకు మ్యాథ్స్ సబ్జెక్టుకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి జిల్లాలోని ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. చంద్రంపాలెం, కేడీపీఎం, నడుకూరు పాఠశాలల్లో ఈ తరగతులు జరుగుతున్నాయని తెలిపారు.

ఆధ్యాత్మిక క్షేత్రంగా పద్మనాభం



ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

పద్మనాభం, ఫిబ్రవరి 2 : పద్మనాభంలోని అనంత పద్మనాభుని ఆలయం రానున్న రోజుల్లో ఆధ్యాత్మిక క్షేత్రంగా మరింత ఖ్యాతి గడిస్తుందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన అనంతుని దేవస్థానంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భక్తులు ఆలయానికి వచ్చేందుకు ఘాట్ రోడ్డు నిర్మాణానికి రూ.5 కోట్లు నాబార్డు నిధులు మంజూరు చేశామన్నారు. పిడుగుపాటుకు దెబ్బతిన్న అనంతుని ఆలయ గోపురం పునర్నిర్మాణానికి రూ. 60 లక్షలు దేవాదాయ శాఖ సర్వశ్రేయోనిధి నుంచి మంజూరయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ ఛైర్మన్ గిరిబాబు, ఎంపీపీ రాంబాబు, వైసీపీ మండల అధ్యక్షుడు లక్ష్మణరావు, సర్పంచ్ పాప, ఈఓ నానాజీబాబు, నాయకులు పద్దు, అప్పలనాయుడు, ఆదిబాబు, బంగారప్పడు, నారాయణరావు, గురునాయుడు, వర్మ పాల్గొన్నారు.

ఆనందపురం తహసీల్దార్‌గా హేమంత్‌కుమార్

ఆనందపురం, ఫిబ్రవరి 2 : ఆనందపురం తహసీల్దార్‌గా జి. హేమంత్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎల్. రామారావుకు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలానికి బదిలీ కాగా ఆయన స్థానంలో విజయనగరం జిల్లా జామి తహసీల్దార్‌గా పనిచేస్తున్న హేమంత్‌కుమార్‌ను నియమించారు.



పద్మనాభం తహసీల్దార్‌గా బంగార్రాజు

పద్మనాభం (రూరల్), ఫిబ్రవరి 2 : పద్మనాభం తహసీల్దార్‌గా సీహెచ్ బంగార్రాజు బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత తహసీల్దార్ కోరాడ వేణుగోపాల్‌ను శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస బదిలీ చేయగా ఆయన స్థానంలో విజయనగరం జిల్లా భోగాపురం తహసీల్దార్‌గా ఉన్న బంగార్రాజును నియమించారు. తహసీల్దార్‌ను డీటీ శ్రీనివాసరావు, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

చిత్తడి నేలలు.. పర్యావరణ నేస్తాలు



పట్టణంలో ర్యాలీ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

భీమునిపట్నం, ఫిబ్రవరి 2 : చిత్తడి నేలలు.. పర్యావరణ నేస్తాలని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ అన్నారు. శుక్రవారం కళాశాలలో ప్రపంచ చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రం, నదీ తీరంలో ఉన్న సరస్సులు, చెరువులే చిత్తడి నేలలు అని, అవి నీటిని సంరక్షించుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని చెప్పారు. వీటి వల్ల పరిసరాల్లో వున్న భూముల్లో తడి శాతం అధికంగా వుంటుందన్నారు. వరదలు, తుఫాన్ల సమయంలో ఈ నేలలు నీటిని నిల్వ చేసుకుని, వరదల ఉధృతిని తగ్గిస్తాయని చెప్పారు. అధ్యాపకుడు,పర్యావరణవేత్త గొట్టేటి రవి మాట్లాడుతూ పట్టణీకరణ నేపథ్యంలో అంతరించిపోతున్న చిత్తడి నేలల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అనంతరం ఛాత్రోపాధ్యాయులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జె. మాధవి, ఎం. మహాలక్ష్మి, పి. హారిణి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల వసతికి ఏర్పాట్లు



ఆరిలోవ, ఫిబ్రవరి 2 : నగరంలో ఈనెల 6 నుంచి జరిగే ఆడుదాం ఆంధ్ర రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల వసతి కోసం అధికారులు టిడ్కో ఇళ్లు పరిశీలించారు. ఈమేరకు శుక్రవారం ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రద్యుమన్న, శాప్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ ధ్యానచంద్, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, జేసీ మయూర్ అశోక్, తదితరులు ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి క్రీడాకారులు హాజరుకానుండడంతో వారివసతి కోసం మధురవాడలోని మిథిలాపురి వద్ద ఉన్న టిడ్కో ఇళ్లు, అడవి వరం సమీపంలోని టిడ్కో ఇళ్లు పరిశీలించామని తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వసతి కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ఆర్ఐవోకు శుభాకాంక్షలు

భీమునిపట్నం, ఫిబ్రవరి 2 : ఇంటర్ బోర్డు నూతన ఆర్ఐవోగా బాధ్యతలు చేపట్టిన పి. మురళీధర్‌ను స్థానిక ప్రభుత్వ జూనియరు కళాశాల ప్రిన్సిపాల్ సూర్యప్రసాద్, అధ్యాపకులు శుక్రవారం ఆయన కార్యాల యంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఐఓ కళాశాలలో పరిస్థితులను అడిగి తెలుసుకుని, పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా చూడాలని అధ్యాపకులకు సూచించారు.

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

పద్మనాభం (రూరల్), ఫిబ్రవరి 2 : మండలంలోని 22 పంచాయతీలకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 15వ ఆర్థిక సంఘం నిధులు రూ 10,2, 97,863 కోట్లు విడుదలైనట్టు ఈవోపీఆర్డీ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నిధులతో ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు ఆయన చెప్పారు.

ఆలయ శిల్ప సంపద పరిశీలన

సింహాచలం, ఫిబ్రవరి 2 : వరాహలక్ష్మీనృసింహస్వామి ఆలయంలోని అపురూప శిల్ప సంపదను భక్తులు చూసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్ప సూచించారు. ఇటీవల రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అప్పన్న ఆలయాన్ని సందర్శించినప్పుడు కొన్ని సూచనలు చేశారు. ఈమేరకు చేపట్టాల్సిన మార్పులు, చేర్పులపై దేవస్థానం అధికారులుతో కలిసి శుక్రవారం ఆయన చర్చించి, క్షేత్రపరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానాలయం నుంచి గోదాదేవి ఆలయానికి వచ్చే మార్గంలో లక్ష్మీనారాయణ సన్నిధి వరకు ఉన్న షెడ్‌ను తొలగించాలని గత పర్యటనలోనే అధికారులకు చెప్పినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఆయనతో పాటు ఈఓ శ్రీనివాసమూర్తి, స్థానాచార్యులు రాజగోపాల్, ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు ఉన్నారు.